




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 190 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 17 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 190 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 17 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం

- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన
- ఉండవల్లిలోని తన నివాసంలో నివాళులు అర్పించిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, డూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు. ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలని,

ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు.. అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...

### సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం



- అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు ఒప్పందం

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ. 11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది.

## టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

- నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు
- పదహారు రోజుల పాటు జరగనున్న ఎగ్జామ్స్
- ఏపీలో పరీక్ష రాయనున్న 6.5 లక్షల మంది విద్యార్థులు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మ. 12:45 గంటల వరకు పరీక్ష జరగనుంది. పదహారు రోజుల పాటు జరగనున్న ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 6,49,275 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికోసం 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎండలు విపరీతంగా పెరిగిపోవడంతో పరీక్ష కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి సెంటర్ లో

వివరాలు 2లో..

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



- ఏపీలో మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు టెన్త్ క్లాస్ పరీక్షలు
- టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న నారా లోకేశ్
- సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ఏపీలో నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు

వివరాలు 2లో..

## శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు

### జయంతి సందర్భంగా వైయస్ జగన్ హృదయపూర్వక నివాళులు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రులు ఉన్నంత కాలం శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు . ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన దృఢసంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.

వివరాలు 2లో..



## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ,

వివరాలు 2లో..

## పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?

- కాశీనాయన క్షేత్రం కూల్చివేతపై వైసీపీ ఆందోళన
- పవన్, లోకేశ్ ల మధ్య సమన్వయ లోపం ఉందంటూ భూమన విమర్శలు
- కూల్చివేత వెనుక దుష్టశక్తులు ఎవరో తేల్చాలని డిమాండ్




పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతల వెనుక ఉన్న దుష్ట శక్తులను వెలికి తీయాలని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు సమస్యల్లో కూరుకుపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేయడం

వివరాలు 2లో..

## పదో తరగతి పరీక్షలు రాస్తున్న నా యువ నేస్తాలకు శుభాకాంక్షలు

- ఏపీలో నేటి నుంచి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్
- సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపిన సీఎం చంద్రబాబు
- మీపై మీరు నమ్మకం ఉంచితే విజయం తథ్యం అంటూ ఆశీస్సులు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగను న్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులకు విషెస్ తెలిపారు. "పదో తరగతి పరీక్షల కు హాజరవుతున్న నా యువ నేస్తాలం దరికీ శుభాకాంక్షలు. విద్యా ప్రస్థానంలో పరీక్షలనేవి కీలక మైలురాళ్లు. పరీక్షలపైనే దృష్టి పెట్టండి... గట్టిగా కృషి చేయండి...

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- రాష్ట్రంలో తాగడానికి నీళ్లు లేవన్న కేఏ పాల్
- నువ్వు భారత్ సమ్మిట్ పెడితే ఎవరొస్తారంటూ వ్యాఖ్యలు
- ప్రజల మీద ధ్యాస ఉంచాలంటూ హితవు

పెన్ పవర్ డెస్క్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి 15 నెలల వ్యవధిలోనే ఫెయిల్డ్ సీఎంగా ముద్ర వేయించుకోవడం ఓ అన్నగా తనను బాధించిందని అన్నారు. "తమ్ముడూ రేవంత్ రెడ్డీ... ఇప్పుడే న్యూస్ లో

వివరాలు 2లో..



## మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలోనే రెండో అతిపెద్ద మల్లన్న బోనాల జాతర జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కాముడి పౌర్ణమి మొదటి ఆదివారం నిర్వహించే బోనాల జాతరలో వేలాది మంది భక్తులు బోనాలతో పెద్దపూర్ వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే మల్లికార్జున స్వామిని స్థానికులతో పాటు చుట్టూ పక్కల జిల్లాలు, పక్క రాష్ట్రాల భక్తులు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. మల్లన్నకు ఇష్టమైన ఆదివారం రోజున గత 29 ఏండ్లుగా గ్రామస్థులు ప్రతి ఆదివారం మాంసాహారం, మద్యం ముట్టుకోకుండా నియమ

వివరాలు 2లో..

## హిందీని ఏ రాష్ట్రంపై బలవంతంగా అమలు చేయబోం

పెన్ పవర్ డెస్క్:ఏ రాష్ట్రంపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దబోదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. త్రిభాషా విధానంపై డీఎంకే రాజకీయం చేస్తుందన్నారు. రూపీ సింబల్ ను మార్చడం డీఎంకే దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు కిషన్ రెడ్డి. ఎన్నికల్లో లబ్ధి కోసమే డీఎంకే, కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. డీఎంకే సర్కార్ పై తమిళనాడు ప్రజల్లో అసహనం పెరుగుతోందన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ కూడా స్టాలిన్ ఎన్నికల ఎత్తుగడ అని విమర్శించారు కిషన్ రెడ్డి. ప్రాంతీయ భాషలు ప్రోత్సహించాలని మొదట నిర్ణయం తీసుకుంది మోదీ ప్రభుత్వమేనని చెప్పారు. రాజగోపాలచారి ఆలోచనతోనే త్రిభాషా సిద్ధాంతం అమల్లోకి వచ్చిందన్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్, డీఎంకే దివాళ కోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు కిషన్ రెడ్డి. వచ్చే ఎన్నికల కోసమే స్టాలిన్ ఆరాటపడుతున్నారు..అందుకే ప్రతీది రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి.



## ఎడిటర్ వ్యూ

# మీరు వస్తానంటే.. నేను వద్దంటానా?

వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగుతుంది.

**గత ఎన్నికలకు ముందు.. తర్వాత...**

గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.

**ఆళ్లను చేర్చుకోవడంతోనే...**

ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది.

**తూ.గో నేత ఒకరిని...**

అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.ఖ

# రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- మొదటి పేజీ తరువాయి

చూశాను. నువ్వు మీడియా రిపోర్టర్స్ ని అటాక్ చేయడం, అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పడం చూశాను. ఇవాళ కనీసం తాగటానికి మంచి నీళ్లు లేవు. అమీర్ పేటలో నీళ్ల కోసం ట్యాంకర్ ని తెప్పించుకుంటున్నాం. హైదరాబాదులో కోటి 20 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మార్చి లోనే నీళ్లు లేవంటే మరి ఏప్రిల్, మే, జూన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నువ్వు ఏదో భారత్ సమిట్ పెడితే ఎవరు వస్తారు? ఒక్కసారి అర్థం చేసుకో... దేవుడు మనల్ని ఎందుకు కలిపాడు? నేను పోటీ చేయకుండా వరంగల్లో నీకు ఎందుకు మద్దతు ఇచ్చాను...? రాష్ట్రాన్ని బాగు చేయడానికి, అప్పులు తీర్చడానికి, అభివృద్ధి చేయడానికి, మంచి చేయడానికి... మరి నువ్వేం చేస్తున్నావ్...? బీజేపీ వాళ్ళని గెలిపిస్తున్నావ్... అలాగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ కి మూటలు మోస్తున్నావ్ అని అందరూ చెబుతున్నారు. ఇప్పుడు దోచుకోవడం, దాచుకోవడం, పంచిపెట్టడమేనా లేదా ప్రజల మీద ధ్యాస ఉందా? నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... మంచి నీళ్ల కొరత ఏర్పడుతోంది... విద్యా, వైద్యం అన్నది కనిపించట్లేదు ఈ కొద్ది కాలంలోనే నువ్వు ఇంత ఫెయిల్డ్ ముఖ్యమంత్రి అయితే ఒక అన్నగా, ఒక శాంతి దూతగా, నీ అడ్వైజర్ గా నాకు ఎంత బాధేస్తుంది?" అంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

## పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?

- మొదటి పేజీ తరువాయి

అంటే హిందూ ధర్మం గుండెపై బుల్డోజర్లతో దాడి చేయడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. అటవీ శాఖ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పనిచేస్తుండగా, అటవీశాఖ అధికారులే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు చేపట్టారని వెల్లడించారు. మరి, సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే పవనానంద స్వామి వారి గొంతుక ఇప్పుడెందుకు మూగబోయిందని భూమన నిలదీశారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై స్పందించిన పవన్, ఇప్పుడు కాశినాయన క్షేత్రం విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.పైగా, మంత్రి నారా లోకేశ్ క్షమాపణ చెప్పడం, ఆయనే క్షేత్రాన్ని పునర్ నిర్మిస్తానని చెప్పడం వారి మధ్య వైరుధ్యాలకు నిదర్శనమని భూమన అన్నారు. సోషల్ మీడియాలో వీరి మధ్య ఉన్న విభేదాలు బహిరంగ రహస్యమేనని ఆయన గుర్తు చేశారు. గతంలో ఆలయాలను కూల్చిన వారే ఇప్పుడు కాశీనాయన

క్షేత్రంపై దాడి చేశారని ఆయన ఆరోపించారు.టైగర్ జోన్ పరిధిలో ఉందని దేవాదాయ శాఖ మంత్రి చెప్పడం చూస్తుంటే శ్రీశైలం క్షేత్రాన్ని కూడా కూల్చివేస్తారేమోనని అనుమానం కలుగుతోందని భూమన అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ క్షేత్రాన్ని అటవీ చట్టాల నుంచి మినహాయించాలని కేంద్రానికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ ఆదేశాలు లేకుండానే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కూడా ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు.

కూటమి పాలనలో హిందూ ధర్మానికి గడ్డుకాలం వచ్చిందని, వైసీపీ ప్రభుత్వంపై నిందలు వేయడమే వారికి తెలుసని భూమన విమర్శించారు.

## మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..

- మొదటి పేజీ తరువాయి

నిష్టలతో ఉంటారు. ఆదివారం ( మార్చి 16 ) మల్లన్న ఆలయంలో ఉదయం నుండే భక్తులు పోటెత్తారు.

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. పట్నాలు వేసి, మల్లికార్జునుడికి ఇష్టమైన బోనాలను భక్తులు నైవేద్యంగా సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉపవాస దీక్షలతో భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పట్నాలు వేసి, నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారం, వందల సంఖ్యలో గొర్రె పిల్లలను మల్లన్నకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఇష్టమైన గూడాన్నం, పరమాన్నం బోనాలు తీసి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల ఆటలు, ఒగ్గు కళాకారుల డప్పు మోతలతో

ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. నైవేద్యం వండి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సాయంత్రం ఒకేసారి సుమారు 50 వేలకు పైగా బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామి వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల శోభాయాత్ర అనంతరం రథోత్సవం జరిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం... మాటల్లో వర్ణించలేం!

### ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్

### భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ

### ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక

మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉంటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది.




ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## 20 ఏళ్ల కిందట తప్పిపోయి... ఇన్నాళ్లకు కుటుంబ సభ్యులను కలుసుకున్న వృద్ధుడు

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు అనే వృద్ధుడు 20 ఏళ్ల కిందట తప్పిపోయి, అధికారుల చొరవతో ఇన్నాళ్లకు మళ్లీ తన కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆ వృద్ధుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పారావు 20 ఏళ్ల కిందట తమిళనాడులో రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. రైలు దిగిన అప్పారావు, రైలు వెళ్లిపోవడంతో అక్కడే చిక్కుకుపోయాడు. నిరక్షరాస్యుడైన అప్పారావు, ఎటు వెళ్లాలో తెలియక, తమిళనాడులోనే ఓ రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిలో చేరాడు. తన కుటుంబ సభ్యులను కలుసుకోవడం అతడి శక్తికి మించిన పనైంది. దాంతో ఆ ఆశలు వదిలేసి, ఆ రైతు వద్ద వెట్టిచాకిరీలో కొనసాగాడు. కాగా, జనవరిలో తమిళనాడులో అధికారులు కూలీల వివరాలు సేకరిస్తుండగా, అప్పారావు వ్యవహారం బయటపడింది. వారు అప్పారావు తప్పిపోయిన విషయాన్ని ఏపీ అధికారులకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... అప్పారావు విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అప్పారావును తమిళనాడు నుంచి తీసుకువచ్చి కుమార్తె సాయమ్మకు అప్పగించారు.

అటు, అప్పారావుతో వెట్టిచాకిరీ చేయించుకున్న రైతు నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ.2 లక్షలు వసూలు చేసింది. ఆ మొత్తానికి మరో రూ.30 వేలు కలిపి మొత్తం రూ.2.30 లక్షల చెక్ ను అప్పారావుకు అందజేసింది. రెండు దశాబ్దాల తర్వాత తండ్రిని కలవడం ఆనందంగా ఉందని అప్పారావు కుమార్తె సాయమ్మ వెల్లడించింది.

## శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు

- మొదటి పేజీ తరువాయి

శ్రీ పొట్టి శ్రీరాములుగారి జయంతి సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

## పదో తరగతి పరీక్షలు రాస్తున్న నా యువ నేస్తాలకు శుభాకాంక్షలు

- మొదటి పేజీ తరువాయి

సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. మీపై మీరు నమ్మకం ఉంచాలన్న విషయం మర్చిపోవద్దు... విజయం దానంతట అదే వస్తుంది" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో పదో తరగతి పరీక్షలు రేపు (మార్చి 17) ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 1 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. టెన్త్ పబ్లిక్ ఎగ్జామ్స్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. కాగా, ఏపీలో ఈసారి పదో తరగతి పరీక్షలకు మొత్తం 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొత్తం 6 సబ్జెక్టులకు గాను 7 పేపర్లు పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- మొదటి పేజీ తరువాయి

అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

## టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

- మొదటి పేజీ తరువాయి

వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేర్చేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంతేకాకుండా పదో తరగతి హాల్ టికెట్ చూపించి ఏ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు స్వచ్ఛంద సంస్థలు కూడా పదో తరగతి విద్యార్థుల కోసం రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నాయి.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం... యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు

### బెట్టింగ్ యాప్స్ ను సీరియస్ గా తీసుకున్న వీసీ సజ్జనార్

### గట్టిగా ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కలిగించే ప్రయత్నం

### హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని వెల్లడి

బెట్టింగ్ యాప్స్ పైనా, బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేసే వారిపైనా తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరాటం ఓ రేంజిలో కొనసాగుతోంది. తాజాగా, ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది.ఈ విషయాన్ని సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ మాట్లాడినందునే అతడిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.ఇటీవల హర్షసాయి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్స్ ను తాను ప్రమోట్ చేయకపోతే ఇతరులు ప్రమోట్ చేస్తారని... ఆ డబ్బును ఎందుకు పోగొట్టుకోవడం... అందుకే బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం కల్పిస్తున్నానని చెప్పాడు. అంతేకాదు, ఆ విధంగా వచ్చిన డబ్బును పేదలకు పంచుతున్నానని వెల్లడించాడు. ఈ వీడియోను చూసిన సజ్జనార్... హర్షసాయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెన్ పవర్ ప్రకాశం




# మాలకొండలో జవాన్లు హవా..!

**కొండ కొచ్చిన భక్తులపై సిర్ర బుర్లు**
**జవాన్ల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు**
**స్వామి అనే పిలుపు మాయం**



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 16**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతి శనివారం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారు . అయితే ఆలయంలో పనిచేసే జవాన్లు మాలకొండ కు వచ్చే భక్తులపై చిర్రుబుర్రులాడడంతో భక్తులు సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఒకటి. దూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసాలు పడి దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దర్శనానికి వెళ్లే సమయంలో క్యూ దగ్గర ఉన్న సిబ్బంది భక్తులపై పెత్తనాలు చెలాయించడంతో భక్తుల ఇబ్బంది పడుతున్నారు. దేవాలయానికి వచ్చిన మర్యాద పూర్వకంగా గౌరవంగా పలకరించకుండా అసభ్యకర పదజాలంతో మాట్లాడుతున్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దగా కేకలు వేస్తూ క్యూలో భక్తులను కేకలు వేస్తూ ఇబ్బంది పెడుతున్నారని వారి పని పనితీరుపై మండిపడుతున్నారు. ఇలాంటి సంస్కృతి రాష్ట్రంలో ఏ దేవాలయాల్లో కూడా లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఎంతో కష్టపడి దర్శనానికి వస్తే ఆలయ సిబ్బంది భక్తులపై చిరుబుర్లు ఆడటం ఏమిటి అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. భక్తులే ఆలయానికి" నిధి" అని ఆ సిబ్బంది గుర్తించడం లేదు. అయినప్పటికీ ఆలయ అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో భక్తులు ఆ సిబ్బంది పనితీరుపై తీవ్రంగా ఆవేదనకు గురవుతున్నారు. ఎంతో ఆధ్యాత్మికంగా ఉండాల్సిన ఆలయంలో కేకలు, ఓయ్, రోయ్ అనే పదజాలంతో మాట్లాడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు .

**స్వామి అనే పథం మాయం...:** గత వైసిపి ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి భక్తులందరినీ "స్వామి" అని గౌరవప్రదంగా పిలవాలని సూచించేవారు. అయితే అప్పట్లో సిబ్బంది భక్తులను అలాగే గౌరవంగానే స్వామి అని పిలిచేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి ఆలయంలో కనిపించడం లేదు. సిబ్బంది భక్తులను అగౌరవంగా పిలుస్తూ భక్తులపై చిర్రుబుర్రులాడటం స్వామిని దర్శించుకోనీయడం లేదని చెబుతున్నారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు సిబ్బంది తీరు బాగో లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి సిబ్బంది పనితీరుపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**కొత్తగా చేరిన వారిని వారికి అవగాహన కల్పించాలి...:** దేవాలయంలో ఇంతకుముందు ఉన్న సిబ్బంది పలు కారణాల చేత తీసివేయడం జరిగింది. అయితే వారి స్థానంలో అధికార పార్టీ చెందిన నేతలు వారికి అనుకూలమైన వారిని కొండపైన చేర్చారు. అయితే కొత్తగా చేరిన వారికి దేవస్థానంలో భక్తులతో ఎలా ప్రవర్తించాలనే విషయం తెలియడం లేదు. చాలా మంది జవాన్లు తమ సొంత పనులు, సెల్ ఫోన్లు కి పరిమితమై భక్తులతో ఎలా మెలగాలనేది అవగాహన లేదు. దేవస్థాన అధికారులు కొత్తగా చేరిన వారికి దేవస్థానానికి వచ్చే భక్తుల పట్ల ఎలా ప్రవర్తించాలనే విషయం పై అవగాహన కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్షలకు

# పటిష్ట బందోబస్త్

- ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...

జిరాక్స్ సెంటర్లు మూసివేత



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**

నేడు ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలియజేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పరిధిలో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి పోలీస్ శాఖ ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ టీములు ఒంగోలులో ఆర్టీసి బస్టాండ్, నెల్లూరు బస్టాండ్, అంజయ్య రోడ్డు, కర్నూల్ రోడ్డు, మంగమూరు రోడ్డు, పలు సెంటర్ లో ఉంటాయని, అత్యవసర పరీక్షల సమయంలో విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకోని వెళ్ళుటకు సంసిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినందుకు విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండరాదని అన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించిన వారిపై విద్య నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన విద్యార్థులు పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం కొరకు వెంటనే డయల్:100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియజేశారు.

## జగన్ దాకా ఎందుకు

# దమ్ముంటే నా కుర్చీ టచ్ చేయ్

**బాలినేని కి జడ్పి చైర్ పర్సన్**
**బూచేపల్లి వెంకాయమ్మ మాస్ వార్నింగ్**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**

జగన్మోహన్ రెడ్డి ని ఒడిస్తావా..?నన్ను చైర్ పర్సన్ పదవి నుండి దించుతావా..?నా కుర్చీ టచ్ చేసి చూడు.. నీ తరం కాదు అంటూ జడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాజీ మంత్రి,జనసేన పార్టీ నాయకుడు బాలినేని శ్రీనివాస రెడ్డికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం ఒంగోలులోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో బాలినేని పై జడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి గురించే మాట్లాడే అర్హత లేదని ఆమె బాలినేని పై మండిపడ్డారు. వైవీ , వైస్సార్ కుటుంబం లేకపోతే నువ్వెవరవి అంటూ ఎద్దేవ చేశారు. ప్రతిసారి ఏదో ఒక సాకుపెట్టు కొని బూచేపల్లి కుటుంబం మీద ఏడుస్థావు అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. గతం లో కూడా మా కుటుంభం మీద కుట్రలు చేశావని, ఇప్పటికీ నీ బుద్ధిమారలేదని అన్నారు. బూచేపల్లి కుటుంబం పై కుట్రలు చేసి ఇవ్వాళ నువ్వే రోడ్డున పడ్డావని, 2024 ఎన్నికలో తన కొడుకు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి గెలవకూడదని కుట్ర చేశావని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డే సీఎం అవడం ఖాయమని, దాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. 2004 నుండి నీతివంతమైన రాజకీయాలు చేస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. మా ప్రాణాలు పోయే వరకు జగన్మోహన్ రెడ్డి తోనే రాజకీయ ప్రయాణం అని కుండబద్దలు కొట్టారు.

## మీరు ఎన్నైనా అనండి, మేము మాత్రం మారం మారం!!

# కలెక్టర్ హెచ్చరికలతో రిమ్స్ గాడిన పడేనా!?

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**

అది... జిల్లా కేంద్రమైన ఒంగోలులోని ప్రధానమైన ప్రభుత్వ ఆసుపత్రి. శనివారం రాత్రి సుమారు 10:30 గంటలకు ఒక కారు ఈ ఆసుపత్రిలోకి వచ్చింది. కారు దిగిన ఒక మహిళ నేరుగా క్యాజువాలిటి వార్డులోకి వెళ్లారు. చికిత్స పొందటానికి కాదు.. అక్కడ ఉన్న వారికి చికిత్స అందుతున్న తీరును పరిశీలించడానికి వెళ్లిన ఆ మహిళను చూసిన సిబ్బంది ఆశ్చర్యపోయారు ! కారణం... వచ్చినది సాధారణ మహిళ కాదు !.. జిల్లా కలెక్టర్ !!. ఔను.. ఒంగోలు జి.జి.హెచ్. (రిమ్స్) లో వైద్య సేవలు అందుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఈ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీతో పాటు గైనిక్ వార్డు, రేడియాలజీ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు. క్యాజువాలిటీ వార్డులో వాస్తవంగా విధులు నిర్వహించాల్సిన సీనియర్ వైద్యులు ఆ సమయంలో లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరును, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎక్స్ రే, సిటీ , ఎంఆర్ఐ స్కాన్ కోసం వచ్చిన వారికి ఎప్పుడు చేస్తున్నారు, ఎప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు, తదితర వివరాలను కూడా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్కానింగ్ చేయడంలో రోగులను ఇబ్బంది పెట్టేలా జాప్యం చేస్తే సహించబోనని ఆమె హెచ్చరించారు. సుమారు 11:45 గంటల వరకు ఆసుపత్రిలో గడిపిన కలెక్టర్... పలువురు రోగులతోనూ, వారి బంధువులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. పారిశుద్ధ్యం సరిగా లేదని పలువురు చెప్పగా కలెక్టర్ కూడా స్వయంగా చూశారు. పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యులను, సిబ్బందిని హెచ్చరించారు.









# విజయీభవ..

10వ తరగతి విద్యార్థులకు

ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**

పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో విద్యార్థులంతా అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అందరూ చక్కగా పరీక్షలు రాయాలని, ఏడాది పాటు కఠోర శ్రమతో చదివారని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ఆందోళనకు గురికావద్దన్నారు. ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదే అన్నారు . ప్రశాంతంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు పునాదిని అన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఆందోళన చెందకుండా ఒత్తిడి గురు కాకుండా ప్రశాంతంగా మనసును కేంద్రీకరించి స్పష్టంగా పరీక్ష రాయాలన్నారు. విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## శ్రీ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 16**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నివేదించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, బైసాని మధుసూదన్ కండక్టర్ ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ డాంగే షరీఫ్

**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 16**

మండలంలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ డాంగే షరీఫ్ తెలియచేశారు.నేటి నుంచి పదో తరగతి పరీక్షలు మొదలవుతున్నాయన్నారు.ఇందుకు సంబంధించి పెద్దారికట్ల జెడ్పీహెచ్ఎస్,గొట్లగట్టు జెడ్పీహెచ్ఎస్, మర్రిపాలెం జెడ్పీహెచ్ఎస్,వెలుగొండ గురుకుల పాఠశాలాలను కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ 4 పరీక్షా కేంద్రాల్లో 630 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎంఈఓ డాంగే షరీఫ్ తెలియచేశారు.

# అమరజీవి నీ త్యాగం మరువం మరువం - మంత్రి డోలా







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**


బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని సి.వి.ఎన్. రీడింగు రూము సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్ కూడా అమరజీవికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆత్మ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధునిగా కూడా ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం, దేశం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేని దన్నారు. మేయర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంతో పాటు దళితులకు ఆలయ ప్రవేశం కోసం నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. సంతనూతలపాడు శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు త్యాగమే నాంది అని అన్నారు. పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ పోరాట పటిమకు, కార్యదీక్షకు ప్రతిబింబముగా నిలిచిన పొట్టి శ్రీరాములును యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ వాసు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్తక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన దమ్ము అల్లూరయ్య కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం

*బెడుసుపల్లి గ్రామానికి చెందిన దమ్ము అల్లూరయ్య తో బాధపడుతూ మృతి.*

*ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న అల్లూరయ్య కుటుంబం.*

*సమాచారం అందుకొని అల్లూరయ్య కర్మకాండల కొరకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు, సభ్యులు.*



**కొమరోలు పెన్ పవర్ మార్చి 16**

క్షయ వ్యాధి గురై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన బెడుసుపల్లి గ్రామానికి చెందిన దమ్ము అల్లూరయ్య కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన దమ్ము అల్లూరయ్య గత చాలా కాలంగా క్షయ వ్యాధి గురై, మంచం పట్టాడు. అతనికి వైద్య చికిత్సలు చేయించేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దమ్ము అల్లూరయ్య గత ఐదు రోజుల క్రితం మృతి చెందాడు దమ్ము అల్లూరయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ఆదివారం బెడుసుపల్లి గ్రామానికి వెళ్లి అల్లూరయ్య కర్మకాండలకు అవసరమైన ఐదువేల రూపాయలను అల్లూరయ్య భార్యకు అందజేశారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వచ్చి తమకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన శరత్ బాబుకు మృతుడు అల్లూరయ్య భార్య ధన్యవాదాలు తెలిపింది. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కారుమంచి పీరయ్య, మృతుని కుటుంబ సభ్యుడు దమ్ము రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరైయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం

*హాల్ టికెట్లు చూపించి తమ గ్రామాల నుంచి నుంచి పరీక్ష కేంద్రానికి రాకపోకలు సాగించవచ్చు.*

*రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు.*

**కొమరోలు పెన్ పవర్ మార్చి 16**

ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిందని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు .ఆర్టిసి బస్సు సౌకర్యాలు గల గ్రామాలలోని విద్యార్థులకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు తమ వద్ద గల 10వ తరగతి హాల్ టికెట్ ను ఆర్టిసి బస్సులలో కండక్టర్కు చూపించి ఉచితంగా తమ గ్రామాల నుంచి కొమరోలు లోని పరీక్షా కేంద్రాలకు రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు .విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై ఆటోలలో ప్రయాణిస్తూ ,ఎండ వేడిమికి వడగాడుపులకు గురి కాకుండా ఉండేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించిందని ఆయన చెప్పారు .కావున కొమరోలు లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పబ్లి పరీక్షల కేంద్రాలకు రాకపోకలు సాగించే విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 10వ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.




## విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాములపాటి

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 16**

విజయలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంనకు డాక్టర్ చెనికల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చెనికెల శ్రీనివాసులు ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ నారాయణ స్వామి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ మాలకొండయ్య, బొజ్జయ్య, మాల్యాద్రి, ముకుంద రెడ్డి, లాకా వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాట్ జామెంట్రీ బాక్స్ పెన్నులు పెన్సిల్లు స్కేలు పంచిన ప్రభు చారిటబుల్ ట్రస్ట్





**దొనకొండ మార్చి 16 పెన్ పవర్**

మండలంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ప్రభువు చారిటబుల్ ట్రస్ట్ ఆదిమూలపు ప్రభుదాస్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు పరీక్షల్లో విద్యార్థులంతా అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఏడాది పాటు కఠోర శ్రమతో చదివారని మంచి ఫలితాలు సాధించాలని ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆందోళనకు గురికా వద్దన్నారు ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం ఇదే అన్నారు ప్రశాంతంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్ష పూర్తి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

## వాకా వారి ఇంట వైభవంగా జరిగిన నూతన గృహ ప్రవేశ వేడుకలు

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 16**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంనకు చెందిన వాకా ఉమమహేశ్వరరావు రసూలమ్మ కుమారుడు వాకా అన్వేష్ పావని హైదరాబాద్ లో స్థిరపడి హైదరాబాదులోని నాచారం సమీపంలో నూతన గృహము నిర్మించి గృహప్రవేశం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో పాటు బంధువులు మిత్రులు పాల్గొని రంగ రంగ వైభవంగా జరిగింది, వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆకాశాన్నంటి మార్మోగిన మేళ తాళాలు భాజా భజంత్రీలతో, బంధుమిత్రులు పెద్దలు, ప్రముఖుల అక్షింతలు ఆశీర్వచనాలతో కనుల పండుగగా జరిగింది. నూతన గృహ మహోత్సవాన్ని పురస్కరించుకొని నూతన గృహంలో ఉదయము ఏకువ జామున పాలు పొంగించి వాస్తు, హోమం ,శివ పార్వతి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు తదుపరి వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బంధుమిత్రులు, ప్రముఖులు ఆశీర్వదించి నూతన గృహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# హజ్ యాత్రకై వెళ్లి మదీనాలో కన్నుమూసిన పుణ్యవతి, షేక్ హుస్సేన్ బి

గత నెల 22వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి కడప నుండి మక్కాకు బయలుదేరిన హుస్సేన్ బి

ఈనెల తొమ్మిదవ తేదీన మదీనాలో అనారోగ్యానికి గురైన హజ్ యాత్రికురాలు హుస్సేన్ బి

మదీనాలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 13వ తేదీ రాత్రి కన్నుమూసిన పుణ్యవతి షేక్ హుస్సేన్ బి

మదీనాలో సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియ నిర్వహించిన మత పెద్దలు -హజ్ యాత్ర చేస్తూ మదీనాలో మృతి చెందడం అక్కడి మట్టిలో కలిసిపోవడం

హుస్సేన్ బి చేసుకున్న పుణ్యఫలం అని కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మత పెద్దలు







**కొమరోలు పెన్ పవర్ మార్చి 14**

హజ్ యాత్రకై మక్కాకు వెళ్లి, అక్కడ దైవ దర్శనాలు ముగించుకుని మదీనాకు వెళ్లిన కడపకు చెందిన షేక్ హుస్సేన్ బి అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స చెందుతూ ఈనెల 13వ తేదీ రాత్రి మదీనాలోని ఆసుపత్రిలో తుది శ్వాస విడిచినట్లుగా హుస్సేన్ బీ కుమారులు మహబూబ్ పీరా, మహబూబ్ బాషా తెలిపారు. కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ షేక్ మహబూబ్ వలి కుటుంబానికి అత్యంత సమీప బంధువైన దేవుని కడపకు చెందిన స్వర్గీయ షేక్ అల్లా సాహెబ్ సతీమణి హుస్సేన్ బి తమ కుటుంబ సభ్యులతో కలసి గత నెల 22వ తేదీన హజ్ యాత్రకు కడప నుంచి బయలుదేరారు. వారు మక్కాలో దైవ దర్శనాలు చేసుకొని మదీనాకు వెళ్లారు. అక్కడ దైవ ప్రార్థనలు చేస్తూ ఉండగా ఈ నెల 9వ తేదీన హుస్సేన్ బీ అక్కడి చలి వాతావరణాన్ని భరించలేక కొంత అనారోగ్యాన్ని గురి అయింది .ఆ మేరకు ఆమెను మదీనాలోని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హుస్సేన్ బీ కోలుకుంటున్నదని భావించిన కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదం మిగిలింది .ఈ నెల 13వ తేదీ న బయలుదేరి తిరిగి ఇంటికి బయలుదేరవలసిన రోజునే రాత్రి 10:30 గంటల సమయంలో హుస్సేన్ బి ఆసుపత్రిలో తుది శ్వాస విడిచి అల్లా సన్నిధికి చేరారు. దీనితో ఆమె కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఇస్లాం మతానికి చెందిన ఐదు సిద్ధాంతాలలో హజ్ యాత్ర ఒకటి. ప్రతి ముస్లిం సోదరి, సోదరుడు తన జీవితకాలంలో ఒక పర్యాయమైన హజ్ యాత్ర చేసి మక్కా మదీనాలను సందర్శించుకోవాలన్నది ఇస్లాం మత సిద్ధాంతం. హజ్ యాత్ర చేస్తూ మక్కాలో తుది శ్వాస విడిచిన హుస్సేన్ బి భర్త అల్లా సాహెబ్ గత రెండేళ్ల క్రితం మృతి చెందారు .ఆ దంపతులకు మహబూబ్ పీరా, మహబూబ్ బాషా అనే ఇద్దరు కుమారులు ,సైదాబీ ,నూర్జహాన్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులు ,కుమార్తెలకు వివాహాలు కాగా, వారు కుటుంబాలతో సుఖ జీవనం సాగిస్తున్నారు .తమ తల్లి కోరిక మేరకు ఆమెను హజ్ యాత్ర చేయించాలనే ఆశయంతో పెద్ద కుమారుడు మహబూబ్ పీరా సూచనలు సలహాతో చిన్న కుమారుడు మహబూబ్ భాష తమ తల్లి తన కుటుంబ సభ్యులతో కలసి హజ్ యాత్రకు ఫిబ్రవరి 22వ తేదీన కడప నుంచి బయలుదేరారు .హజ్ యాత్ర ముగించుకొని ఆనందంగా తిరిగి వస్తారని ఎదురుచూస్తున్న పెద్ద కుమారుడు మహబూబ్ పీరా కుటుంబంతోపాటు బంధుమిత్రులకు విషాద వార్త వినవలసి వచ్చింది. మదీనాలో హుస్సేన్ బి అనారోగ్యాన్ని గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. తమ తల్లిని కడసారి చూపు చూసుకోవాలనే కోరికతో ఆమె మృతదేహాన్ని కడపకు తరలించాలనే మహబూబ్ పీరా ఆలోచనను కడప మత పెద్దలు బంధుమిత్రులు నివారించారు. హజ్ యాత్ర చేస్తూ మక్కా మదీనాలలో మరణించడం ఆ వ్యక్తులు చేసుకున్న పుణ్యఫలమని, అల్లా తనకు అత్యంత ప్రీతిపాత్రులైన భక్తులను శాశ్వతంగా తన వద్దనే ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటారని, అందులో భాగంగానే హుస్సేన్ బి మదీనాలో మృతి చెందడం అల్లా తీసుకున్న నిర్ణయమని వారు కుటుంబ సభ్యులకు నచ్చ చెప్పారు. అంతేకాక హజ్ యాత్రకు వెళ్లే వారిలో చాలామంది తాము అల్లాహ్ సన్నిధిలోనే కన్నుమూసే విధంగా ఆశీర్వదించమని దువా చేసి హజ్ యాత్రకు వెళ్తుంటారని, అయితే హజ్ యాత్రలో కన్నుమూయటం పదివేల మందిలో ఒకరికి మాత్రమే లభిస్తుందని అంటూ ,పవిత్ర స్థలాలైన మక్కా, మదీనా స్మశాన వాటికలో మట్టిలో కలిసిపోవడం భక్తులు చేసుకునే పుణ్యఫలమని ,అల్లా నిర్ణయమని, అందువల్ల మదీనాలో మృతి చెందిన హుస్సేన్ బి అంత్యక్రియలు మదీనాలోనే నిర్వహించడం శ్రేయస్కరమని, దీనితో ఆమెకు స్వర్గ ప్రాప్తి కలుగుతుందని సెలవిచ్చారు .దీనితో మహబూబ్ పీరా, ఆయన కుటుంబ సభ్యులు కూడా అందుకు అంగీకరించడంతో హుస్సేన్ బీ భౌతికకాయానికి, ఆమె రెండవ కుమారుడు మహబూబ్ బాషా అంగీకారంతో ఈనెల 15వ తేదీ శుక్రవారం మక్కాలోని మత పెద్దల ఆధ్వర్యంలో వేలాదిమంది హజ్ యాత్రికుల భుజాలపై సాగిన జనాజా యాత్ర 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్మశాన వాటికకు చేరి అక్కడ అంత్య క్రియలు నిర్వహించారు. హజ్ యాత్ర చేయడం ఒక పుణ్యఫలం అయితే , రంజాన్ నెలలో హజ్ యాత్ర చేసే అవకాశం లభించటం మరొక పుణ్యఫలం అని ,అంతేకాక రంజాన్ మాసంలో మృతి చెంది, ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజైన శుక్రవారం హుస్సేన్ బి కి అంత్యక్రియలు జరగటం పుణ్యవతి హుస్సేన్, ఆమె కుటుంబ సభ్యులు చేసుకున్న పుణ్యఫలం అని మత పెద్దలు వివరించారు. అయితే హుస్సేన్ బి మరణ వార్తను ఆమె కుటుంబ సభ్యులు ,బంధువులు జీర్ణించుకోలేకపోతూ, హుస్సేన్ బి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాతో దువా చేస్తున్నారు.

# అమరజీవి త్యాగఫల పుణ్యమే ఆంధ్ర రాష్ట్రం

వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార

ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 16**

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ,తెలుగువారి ఆత్మగౌరవం కోసం, ఆమరణ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలమే మన ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని వై యస్సాఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు నేడు మనందరం మనది ఆంధ్ర రాష్ట్రం అంటు గొప్పగా చెప్పుకోవడానికి కారణం ఆ మహానుబావుడు పొట్టిశ్రీరాములని,ప్రతి తెలుగువారు మరవలేని ఆయన త్యాగం చరిత్ర పుటల్లొ సుస్థిరంగా నిలిచిపోయిందని అన్నారు.1952 అక్టొబర్ 19 నుంచి డిసెంబర్ 15 వరకు దీర్ఘకాలికంగా చివరి శ్వాస వరకు పోరాడి అమరుడయ్యాడని కీర్తించారు. కుల మతాలు పక్కనపెట్టి ఆయన ఆశయ సాధనకోసం అందరు పడాలని,పొట్టిశ్రీరాములు ఒక కులానికి ,సంభందించిన వాడు కాదని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఆరాధ్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి,సర్పంచ్ లు తమ్మినేని సత్యానారయణ రెడ్డి,ఆవుల కోటిరెడ్డి,రాష్ట్రరైతునాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,వైశ్యనాయకులు యస్వి ప్రసాద్ ,సంతోష్ ,శ్రీనివాసరావుయువజననాయకులు ఒంగోలు సుబ్బారెడ్డి,మైనార్టి నాయకులు సయ్యద్ జబీవుల్లా,షేక్ వలి,తదితరులుపాల్గోన్నారు.

# మూడు పరీక్ష కేంద్రాలలో పగడ్బందీగా పదవ తరగతి పరిక్షలు

**బెస్తవారిపేట ఎంఈఓ సివి రమణారెడ్డి**



**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి 16**

బేస్తవారిపేట మండలం లో మూడు పరీక్ష కేంద్రాల లో పదవ తరగతి పరీక్షల పగడ్బందీగాఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సివి రమణారెడ్డి తెలిపారు. బెస్తవారిపేటలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల మరియు పిటకాయగుళ్ళ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చెగిరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి ఆహ్లాద కరమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 140 మంది విద్యార్థులకు 7 గదులు ఏర్పాటు చేసినట్లు.పిట్ట కాయగుల్ల పాఠశాలలో 139 మంది విద్యార్థులకు 7గదులు. బేస్తవారిపేట బాలికల ఉన్నత పాఠశాలలో 193 విద్యార్థులకు 9 గదులు ఏర్పాటు తెలిపారు.ఈ పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు మరియు పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌ను జిల్లా అధికారులు ఏర్పాటు చేసినట్లు సివి రమణారెడ్డి తెలిపారు.

# వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలి

**మార్కాపురంను జిల్లాను ప్రకటించాలి.**

**మార్కాపురంలో జరుగుతున్న మెడికల్ కాలేజీని**

**ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలి -సిపిఎం**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

గిద్దలూరు పట్టణంలోని సిపిఎం ప్రజా చైతన్య అధ్యయన యాత్ర బృందం ఆదివారం జీపు జాతా ప్రచారం చేశారు. ఈ జాతాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ మార్కాపురం రెవిన్యూ డివిజన్ అత్యంత వెనకబడిన ప్రాంతమని ఈ ప్రాంతానికి జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, మార్కాపురం జిల్లా కేంద్రంగా ఐదు నియోజకవర్గాలను కలిపి పశ్చిమ ప్రకాశం జిల్లాగా ప్రకటించాలని, రాయవరం దగ్గర నిర్మిస్తున్న మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వీటికి సరిపడేంత బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన మార్కాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరుగు ధర్నాలో గిద్దలూరు ప్రాంతం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం అధ్యయన యాత్ర బృందానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచార యాత్రలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వీటన్నిటిని మార్కాపురం ఆర్డీవో కు వినతిపత్రం ద్వారా తెలియజేస్తామని తెలిపారు. ఈ ప్రచార యాత్రలో సిపిఎం జిల్లా నాయకులు డీకేఎం రఫీ సిపిఎం నాయకులు టి ఆవులయ్య ఎస్కే అన్వర్ డి తామస్ వై సింగరయ్య పి రూబేన్ ఎస్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఒ సి ఎ ల్ డిపోను కొనసాగించాలి

**దాదాపు 26 సంవత్సరముల క్రితం స్థాపించబడిన**

**సూరారెడ్డిపాలెం ఐఓసీఎల్ డిపోను కొనసాగించాలని**

**ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు క్లీనర్లు విజ్ఞప్తి చేశారు.**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 16**

సుమారు 150 ట్యాంకర్లతో వివిధ నగరాలకు ఆయిల్ సరఫరా చేస్తూ ప్రజలకు ఈ డిపో సౌకర్యవంతంగా సేవలను కొనసాగిస్తున్నదని తెలిపారు. గతంలో కరోనా సమయంలో సైతం ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర సిబ్బంది ప్రాణాలు సైతం లెక్కచేయక తమ సేవలను కొనసాగించి యాజమాన్యం అభిమానం చూరగోన్నదని వారు గుర్తుచేశారు. కానీ సౌలభ్యం పేరుతో ఖర్చును నియంత్రించడం పేరుతో ఈ డిపోను మూసివేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరం అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు వెయ్యి మంది కార్మికులు తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న ఈ డిపోను మూసి వేయకుండా కొనసాగించాలని కార్మికులు , ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు.

# అన్నా క్యాంటీన్ కు 25 వేల రూపాయలు విరాళం అందించిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ కు కంభం నకు చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఎస్. అబ్దుల్ జిలాని 25 వేల రూపాయలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కలిసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లకు చేయూత ఇవ్వాలనే మంచి ఆలోచనతో విరాళాలు ఇచ్చిన ఎస్.అబ్దుల్ జిలాని ని ముత్తుముల అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో హబీబుల్లా , మౌలాలిగ, న్యామతుల్లా పాల్గొన్నారు.



# వెలుగొండ ప్రాజెక్టు 2వేల కోట్లు ఇచ్చి, పనులు పూర్తిచేసి సాగునీరు ఇవ్వాలి

**మార్చి 20న మార్కాపురం ఆర్డీవో ఆఫీసు వద్ద ధర్నా**

**దొనకొండ మండల రైతులు తరలిరావాలని సిపియం ప్రజా చైతన్య యాత్ర ప్రచారం**







**దొనకొండ మార్చి 16 పెన్ పవర్**

వెనుకబడ్డ దొనకొండ కి వెలుగొండ నీరు రావడంతోనే మండలం అభివృద్ధి చెందుతుందని దొనకొండ సిపియం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అన్నారు. ఈరోజు సిపియం ప్రజా చైతన్య యాత్ర వెలుగొండ ప్రాజెక్టు కి 2వేల కోట్లు నిధులు ఇచ్చి పూర్తిచేసి మొదటి టన్నెల్ నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరుతూ దొనకొండ మండలం లోని గ్రామాలైన రుద్రసముద్రం , మల్లంపేట, మంగినపూడి, అనంతవరం, చిలకలపల్లి, రాగమక్కపల్లి , వల్లభనాయనిపల్లి,ఇండ్ల చెరువు , గంగదేవపల్లి గ్రామాలలో జరిగిన ప్రచారంలో మార్చి 20వ తేదీన మార్కాపురం ఆర్డీవో ఆఫీసు వద్ద జరిగే ధర్నాలో రైతులు , కార్మికులు , కూలీలంతా పెద్ద సంఖ్యలో పాల్గొవాలని కోరారు. 1996 లో వెలుగొండ ప్రాజెక్టు కి శంకుస్థాపన చేసి ఇప్పటికీ 29 సంవత్సరాలు అయిన ఇంత వరకు పూర్తి చేసి నీరు విడుదల చేయకపోవడం పాలక పార్టీల నిర్లక్ష్యానికి నిదర్శనం అని , ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా , ఎవరు ముఖ్యమంత్రి అయినా ఎక్కువ నిధులు కేటాయించక పోవడమే అసలు కారణం అని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు ఇచ్చే వరకు సిపియం పోరాడుతుందని, ప్రజలంతా ఈపోరాటాలకి మద్దత్తు తెలపాలని కోరారు. సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు అనంతవరం గ్రామంలో మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల మార్కాపురం వచ్చి నేనే వెలుగొండ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశానని , నేనే పూర్తి చేస్తానని అనడం అన్యాయం అని ,నిధులు 4వేల కోట్లు అవసరం అయితే బడ్జెట్ లో 359 కోట్లు కేటాయించి ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఇది జిల్లా రైతులను, ప్రజలను మోసం చేయడమే ఆవుతుందని ప్రాజెక్టు పూర్తి చేయడాని 30 సంవత్సరాలు సరిపోలేదా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం పూర్తి కాకుండానే ప్రజలకు ప్రాజెక్టు ని అంకితం చేస్తున్నామని చెప్పి మోసమే చేసిందని ఇద్దరూ కూడా ప్రజలకు మాయ మాటలే చెబుతున్నారని విమర్శించారు. మండలంలో 600 అడుగుల లోతు పైన భూగర్భ జలాలు మండలంలో ఉన్నాయని , బోర్లు కూడా ఎండిపోతున్నాయని , తాగడానికి నీరు దూర ప్రాంతం పోయి తెచ్చుకోవలసి వస్తుందని పశువులు , జీవాలు నీటి కోసం అల్లాడుచున్నారని ఏ గ్రామం పోయినా ప్రజలు బాధలు గాధలుతో వాపోతున్నారని రాష్ట్రంలోనే అత్యంత వెనునబడ్డ దొనకొండ మండలం అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టు , పారిశ్రామిక కారిడార్ రావడంతోనే సాధ్యమని తెలిపారు.

**అనంతవరం గ్రామం శుద్ధకొండ వద్ద**

వెలుగొండ సాగునీటి ప్రదాన కాలవని పరిశీలించగా 60 అడుగుల వెడల్పు , 15 అడుగుల లోతుతో 2010 సంవత్సరంలో కాలవ తీశారని ఇప్పుడు చెట్లు ముళ్ళకంప , పూడికతో ఉన్నదని ప్రజాధనం వృదా చేయకుండా పాలకులు జిల్లాని అభివృద్ధి చేయాలని సిపియం జిల్లా వ్యాప్తంగా మార్కాపురం,కనిగిరి , ఒంగోలు ఆర్డీవో ఆఫీసుల వద్ద మార్చి 20న ధర్నాలు, ఆందోళనలు చేస్తుందని ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరాతూ ప్రచారం నిర్వహించారు. సిపియం దొనకొండ శాఖ కార్యదర్శులు కుందుర్తి చిన్న నరసింహులు , కోలా కిరణ్ కుమార్ , కోటేశ్వరరావు , ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థులు.

పాఠశాలల్లో హాల్ టికెట్లు తల్లిదండ్రులతో ,గురువులతో ఆశీర్వాదాలు తీసుకున్న విద్యార్థులు.

టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి వీడ్కోలు పలికిన తోటి విద్యార్థులు.

కొమరోలు ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో 450 మంది పరీక్షలు రాయనున్న టెన్త్ విద్యార్థులు.

ఏర్పాట్లు పూర్తిచేసిన పరీక్ష కేంద్రాల నిర్వహకులు.

గతంలో జరిగిన క్వశ్చన్ పేపర్ లీకేజ్ ఉదంతం పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి.









**కొమరోలు పెన్ పవర్ మార్చి 16**

మార్చి 17వ తేదీ నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సదరు పరీక్షలు ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే పాఠశాలల్లో హాల్ టికెట్లు పొంది అక్కడి ఉపాధ్యాయులతో ఆశీర్వచనాలు పొందారు .తోటి విద్యార్థులు కూడా టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ వీడ్కోలు పలికారు. కాగా ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి ఉదయం 9:30 నుంచి 12:45 వరకు పరీక్షలు జరగనున్నాయి ఈ పరీక్షలు ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్నాయి. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి 141 మంది విద్యార్థులు ,అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా స్కూలు నుంచి 30 మంది, రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 38 మంది , రాజుపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుంచి 32 మంది, తాటిచెర్ల మోటులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు, వారితోపాటు కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ నుంచి 108 మంది విద్యార్థులు, ససర్వేట్ హై స్కూల్ నుంచి 33 మంది, నరేష్ రెడ్డి హై స్కూల్ నుంచి 15 మంది, తాటిచెర్ల మోటు లోని బాల యేసు హై స్కూల్ నుంచి 14 మంది, గోపానిపల్లిలోని ఏబీఎన్ హై స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు. పదవ తరగతి విద్యార్థుల కొరకు మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 175 మంది విద్యార్థులు, సర్వైట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మరో పరీక్షా కేంద్రంలో 175 మంది విద్యార్థులు ,నరేష్ రెడ్డి హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఇంకొక పరీక్షా కేంద్రంలో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు .విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాలకు ఇన్విజిలేటర్లుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు పనిచేసిన ఉపాధ్యాయులను నియమించారు. విద్యార్థులకు తాగునీరు, మెడికల్ సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా సజావుగా జరిగేందుకు అవసరమని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లుగా ఎంఈఓ 2 వెంకటరత్నం తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రాలకు తప్పనిసరిగా చేరుకోవాలని ,ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షలకు అనుమతించరని, విద్యార్థులను పరీక్షా కేంద్రాల వెలుపల ప్రధాన గేటు వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపిస్తారని ఆయన తెలిపారు .పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ప్రతి కేంద్రం చుట్టూ గట్టి పోలీసు బందోబస్తు ఎస్సై పర్యవేక్షణలో ఉంటుందని, అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఇతరులు పరీక్షా కేంద్రాల వద్ద ఉండకూడదని ఆయన తెలిపారు. గతంలో కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ పరీక్ష కేంద్రం లోని రెండవ నెంబర్ పరీక్షా గది కిటికీ నుంచి బయటికి వచ్చిన గణితం పేపర్ ఒకటి ప్రశ్నపత్రం రావటం, వాట్సాప్ గ్రూప్ లలో విస్తృతంగా ప్రచారం కావడం జరిగింది .ఆ సందర్భంగా 34 మంది మైనర్ విద్యార్థులపై కేసు నమోదు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్ష కేంద్రాల నిర్వహకులు ,పోలీసులు అవసరమైన ముందస్తు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గిద్దలూరులో ఘనంగ ఆరెస్సెస్ శాఖా వార్షికోత్సవ వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

గిద్దలూరులో ని కాశీనాయన ఆశ్రమం లో ఆరెస్సెస్ శాఖా వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వంద మందికి పైగా స్వయంసేవకులు ఈ ఉత్సవం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సేవక్ లు వ్యాయామం, యోగా, ఆసనాలు ప్రదర్శించారు. కార్యక్రమం కు ముఖ్య వక్తగా హాజరైన ఆరెస్సెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ్ పుట్టుక, నిర్మాణం, ప్రస్తుతం ఉన్న స్థితి వివరించారు. సంఘ్ ప్రారంభం అయి వంద సంవత్సరాలు అవుతోంది అని, ఈ సందర్భంగా గ్రామగ్రామాన ఆరెస్సెస్ శాఖలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి రోజూ గంట సమయం శాఖ లో ఉండడం వల్ల శారీరక మానసిక వికాసం జరుగుతుంది అని అన్నారు. ఉత్సవానికి ఖండ కార్యవాహ్ పంట శివ మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆసూలాల్,రమణయ్య,ఉదయ శంకర్, రంగనాయకులు, నాయక్, అజయ్,పండు, ఆనంద్, రమేష్ రెడ్డి, మహిళా ప్రతినిధులు పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఈ ఓ ఆర్ డి విజయలక్ష్మి**





**పెన్ పవర్ ,కంభం మార్చి 16:**

అన్ని పంచాయతీలలో మార్చి ఆఖరికి వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని ఈ ఓ ఆర్ డి విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం కంభం మండలంలోని కందులా పురం హజరత్ గూడెం ఔరంగబాద్ పెద్ద నల్లగాలవ కంభం పలు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయని పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పన్ను వసూలు చేయడంతో పాటు వాటిని ప్రభుత్వానికి జమ చేయడం అంతే ముఖ్యమన్నారు. అన్ని పంచాయతీలలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి పన్ను వసూలు జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలు వ్రాయనున్న విద్యార్థుల కు శుభాకాంక్షలు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

నేటినుండి జరుగబోవు 10వ తరగతి పరీక్షలకు హాజరగు విద్యార్థిని విద్యార్థులకు శాసనసభ్యులు ముత్తుల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో శు భాకాంక్షలు తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో శ్రమించి, కృషి చేసి ఇప్పుడు వారి భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన దశలోకి అడుగుపెడుతున్నారని, వారికి రేపటి తరం పునాది వేయగల గొప్ప అవకాశం ఈ పబ్లిక్ పరీక్షలు అని, అధైర్య పడకుండా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ముత్తుముల తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు అందరూ విజయాన్ని ఆకాంక్షిస్తున్నారని, క్రమశిక్షణతో, ఏకాగ్రతతో, ప్రశాంతమైన మనసుతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని, లక్ష్యాలను సాధించి, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే భవిష్యత్ పౌరులుగా ఎదగాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.



## కొప్పోలు చెరువును సమ్మర్ స్టోరేజ్ గా మార్చాలి

### - సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 16**

కొప్పోలు మంచినీటి చెరువును సమ్మర్ స్టోరేజీ గా మార్చాలని, వేసవి కాలంలో నీటిని ఎద్దడిని తట్టుకునేందుకు ఉపకరిస్తుందని పదో డివిజన్ లోని స్థానికులు సిపిఎం ఒంగోలు నగర కమిటీ విజ్ఞప్తి చేశారు. పదో డివిజన్లో నెలకొన్న డ్రైనేజ్, రహదారులు వంటి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం నాడు సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో; పదో డివిజన్ కొప్పోలులో; పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వేసవి కాలంలో తాగునీటికి ఎద్దడిగా ఉంటుందని, మంచినీటి సమస్య పరిష్కారానికి స్థానికంగా ఉన్న; చెరువుని మంచినీటి సమ్మర్ స్టోరేజ్ గా మార్పు చేసి నీటి యద్దడి నుంచి కాపాడాలని, చెరువుకి చుట్టూ కంచె ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం ద్వారా పశువులు ఇతర జంతువులు, చెరువులో దిగకుండా నిలువరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సి కాలనీలో కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. కాగా ఎంతోకాలంగా పెన్షన్లకు అర్జీలు పెట్టుకున్నప్పటికీ మంజూరు కాలేదని,అర్హులైన వితంతు మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్ డి హుస్సేన్, టి మహేష్, ధారా వెంకటేశ్వర్లు, నాయకులు; కె శ్యాము, రవి , సిహెచ్ ఆంజనేయులు,; హనుమంతరావు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందు ఉండాలి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు లోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పిల్లలకు ఆదివారంనాడు 25 కేజీల రైస్ ప్యాకెట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుండి ఉన్న సంపాదన లోఎంతో కొంత సామాజిక ఖర్చు చేసినప్పుడే ప్రయోజనం చేకూరుతుందన్నారు సమాజ సేవలో నిజమైన ఆనందం సంతోషం కలుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు రత్నం శ్రీనివాసులు నరేంద్ర సిద్దయ్య నాయబ్ భార్గవ్ కాశయ్య పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం-ఎంఇఓ ఎం.గోవర్ధన్

### పరీక్షలు రాయనున్న 291 మంది విద్యార్థులు -పరీక్ష కేంద్రముగా గుడ్లూరు హైస్కూలు



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 16:**

మండలంలోని ఎస్.ఎస్.సీ పబ్లిక్ పరీక్షలకు సంబందించి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగినదని స్థానిక ఎంఇఓ ఎం.గోవర్ధన్ ఆదివారం తెలిపారు. గతంలో గుడ్లూరు హైస్కూలు మరియు ఒక ప్రైవేట్ స్కూల్ లో పరీక్షలు జరిగేవని, కానీ ప్రస్తుత 2024-2025 విద్యా సంవత్సరములో ప్రైవేట్ స్కూల్ లో ఉన్న సెంటర్ ను రద్దు చేసి, ఒకే ఒక సెంటర్ జడ్.పీ.హెచ్.ఎస్ గుడ్లూరు ను చెయ్యడం జరిగిందని ఎంఇఓ అన్నారు. ఈ గుడ్లూరు హైస్కూలు సెంటర్లో మొత్తం 8 స్కూల్స్ కి చెందిన 291మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. వీరిలో జడ్.పీ.హెచ్.ఎస్ గుడ్లూరు నుండి 54 మంది, బసిరెడ్డిపాలెం 30 మంది, చిన్నలాటిరిఫి 16, మాచవరం 67, కేజీబీవీ గుడ్లూరు 35, అభ్యుదయ గుడ్లూరు నుండి 29, చైతన్య గుడ్లూరు 46, రామదూత చేవూరు హైస్కూల్ నుండి 13 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో బాలురకంటే బాలికలు అదనంగా ఉన్నారు. బాలురు మొత్తం 142 మంది హాజరవుతుండగా, బాలికలు 149 మంది పరీక్షలు రాస్తున్నారు. ఇక్కడ ఎస్.ఎస్.సీ జనరల్ సబ్జెక్టులతో పాటుగా ఒకేషనల్ 67 మంది మరియు సంస్కృతము 76 మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు మొత్తం 12 రూమ్స్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, 4 రూమ్స్ కి జడ్.పీ.హెచ్.ఎస్ లో ఉన్న బెంచెస్ ఏర్పాటు చేసామని, మిగిలిన 8 రూమ్స్ కి 200 మందికి గాను 100 రెంటెడ్ టేబుల్స్ మరియు 200 రెంటెడ్ కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగినదని ఎంఇఓ గోవర్ధన్ తెలిపారు. విద్యార్థులకు పరీక్ష రాసేసమయంలో మంచినీరు. టాయిలెట్ వసతి, వైద్య సదుపాయాలతో పాటు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా 144 సెక్షన్ ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. స్టూడెంట్స్ కి ప్రశాంతం గా పరీక్షలు రాయడానికి పరీక్ష సెంటర్లో కావలసిన అన్నీ వసతులు దగ్గర ఉంది ఏర్పాటు చేయడం జరిగినదని, వసతుల విషయములో తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తల్లిదండ్రులు అందరు ఎగ్జామ్స్ సక్రమంగా జరగడంలో ఎగ్జామ్ సీఎస్, డీఓ, ఇన్విజిలేటర్స్ కి సహకరించాలని ఎంఇఓ గోవర్ధన్ కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు తెలుగు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలను త్యజించిన అమరజీవి శ్రీరాములు అని, వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గోన్నారు.



# పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంగం కమిటీ ఘన నివాళులు అర్పించారు







**దొనకొండ మార్చి 16 పెన్ పవర్**

మండల కేంద్రంలో అమరజీవి మహా పురుషుడు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా దొనకొండ మండలంలోని ఆర్యవైశ్య సంఘం కమిటీ వారి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్మరించుకుంటూ వారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్రాసు ప్రస్తుతం చెన్నైగా పిలవబడుతున్న తమిళనాడు రాష్ట్రంలో 163 ఇంటి నెంబర్ 1901 మార్చి 16వ తేదీన శ్రీరాములు జన్మించారు స్వగ్రామం కనిగిరి సమీపంలోని పడమటి పల్లె గ్రామంలో అప్పట్లో కనిగిరి పడమటిపల్లి నెల్లూరు జిల్లాలో ఉండేవి శ్రీరాములు విద్యాభ్యాసము మద్రాసులో చదివి అనంతరం టెక్నికల్ ఇన్స్టిట్యూట్లో 1924 శానిటరీ ఇంజనీరింగ్ ప్లంబింగ్ డిప్లమో చేశారు గ్రేట్ ఇండియన్ పెన్సిల్ రైల్వే ప్రస్తుత సెంట్రల్ రైల్వేలు అసిస్టెంట్ ప్లంబర్గా చేరారు తల్లి మహాలక్ష్మి అమ్మ 1928లో చనిపోయారు ఆ తర్వాత భార్య సీతమ్మ ఒక మగ పిల్లవాడికి జన్మనిచ్చారు సీతమ్మ మరణించారు అప్పటికే గాంధీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైన శ్రీరాములు తన ఉద్యోగానికి రాజీనామా చేసి గాంధీతో సబర్మతి ఆశ్రమంలో చేరారు వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ తెలుగోళ్లపై జరుగుతున్న అల్లర్ల విషయం గమనించి ఆంధ్ర రాష్ట్ర పోరాటం కొరకు 58 రోజులు ఉపవాసం ఉండి 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు డిసెంబర్ 16వ తేదీన రెండేట్ల బండిమీద కట్టిన రథంపై శ్రీరాములు అంతిమయాత్ర జరిగింది కన్యకా పరమేశ్వరి దేవస్థానం వారు నిర్మించిన ఆర్యవైశ్య స్మశానంలో అంత్యక్రియలు జరిగాయి. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేని దంటూ దొనకొండ మండలం ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ వారి ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ల వెంకట హనుమంతరావు, దొనకొండ టౌన్ అధ్యక్షులు పరుచూరి రమేష్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది

**సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు**



**పామూరు,పెన్ పవర్,మార్చ్16**

పట్టణంలో ఈ రోజు ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్.ఐ. కిషోర్ బాబు అన్నారు. ఆదివారం ఎస్.ఐ. కిషోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇతరులు సంచరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. కిషోర్ బాబు హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఇఫ్తార్ విందు ఆధ్యాత్మికతకు చిహ్నం.. తాటిపర్తి







**పుల్లల చెరువు ,పెన్ పవర్ మార్చి 16**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి,ఆధ్యాత్మికతను ప్రతీకగా నిలుస్తాయని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పుల్లల చెరువు మండల కేంద్రములో మసీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రగొండపాలెం ఎమ్మెల్యే,వైసీపీ అధికార ప్రతినిధి తాటి పర్తి చంద్రశేఖర్ వైసీపీ నాయకులతో కలసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటి పర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్లకుంట్ల జానకి రఘు, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్తిరెడ్డి,నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి, మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, మల్లపాలెం సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, వైసిపి నాయకులు ఉడుముల శ్రీనివాస రెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, కాశీంవలి షేక్ యూసఫ్,ఖాసిం వలీ,లక్మానాయక్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీకి ఇంటి పన్నులు చెల్లించండి

**కంబాలదిన్నె అభివృద్ధికి సహకరించండి.**

**కంబాలదిన్నె టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య.**

**పామూరు, పెన్ పవర్ మార్చి 16**



ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహ కరించాలని కంబాలదిన్నె పంచాయతీ టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య పిలుపు నిచ్చారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ పంచాయతీ కి చెల్లించవలసిన ఇంటి పన్ను సకాలంలో చెల్లించుట ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులు తెచ్చుకొని గ్రామ అభివృద్ధి పరుచుకోవచ్చున్నారు. ఇంటి పన్నుల విషయంలో సమస్యలుంటే కార్యదర్శి నీ కలసి పరిష్కరించుకోవచ్చు అన్నారు. పంచాయతీ కి ప్రతి ఒక్కరు పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని రమణయ్య కోరారు.

## పుల్లగూరపల్లి పంచాయతీలో టిడిపి సభ్యత్వాలు పంపిణీ

**పంపిణీ చేసిన టిడిపి నాయకులు**

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 16**

చంద్రశేఖర పురం మండలంలోని పుల్లగూరపల్లి పంచాయతీ పరిధిలో గుంత చెన్నంపల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 101 మరియు పుల్లగూరపల్లి గోరంట్ల పల్లి పందిళ్ళపల్లి పోలింగ్ కేంద్రం నెంబర్ 93 లో పుల్లగూరపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషి చేసిన మహానీయుడు

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







**కందుకూరు పెన్ పవర్, మార్చి 16**

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషిచేసిన వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అటువంటి మహనీయుని జయంతి కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు.పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఇంటూరి నాగేశ్వరరావు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని అమరజీవి పొట్టి శ్రీరాములు 56 రోజులు నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి వర్ధంతి జయంతి కార్యక్రమాన్ని అధికారకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పట్టణంలోని ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా అల్పాహారం పంపిణీ చేశారు.అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటుకు, విగ్రహం వద్ద ఫ్లాష్ లైట్ ఏర్పాటు చేసినందుకు, బ్యాంకు బజార్ వాసుల కోరిక మేరకు అడిగిన వెంటనే కల్వర్టు నిర్మించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను నగర ఆర్యవైశ్యుల తరపున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి స్టీల్ రైలింగ్ వేపించినందుకు, ఆర్యవైశ్యుల స్మశానా వాటిక అభివృద్ధికి విరాళాన్ని అందజేసిన గుర్రం శింగయ్య, ఇస్కాల ప్రతాప్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, కాంస్య విగ్రహ దాతల కొంజేటి రవికుమార్, కొత్త వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, మురారి శెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, గుర్రం సింగయ్య చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, మంచిరాజు మురళీమోహన్, తదితర నగర ఆర్యవైశ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీ డిగ్రీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

















**కందుకూరు పెన్ పవర్, మార్చి 16**

ఆదివారం కందుకూరులోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కేరింతల మధ్య నూతన ఉత్సాహంతో సంబరాలు మిన్నంటాయి.శ్రీ గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు రానున్న మూడు నెలల్లో తమ చదువులు పూర్తిచేసుకుని క్యాంపస్ ప్లేస్మెంట్ తో ఉద్యోగ అవకాశంతో సమాజంలోకి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎస్బిఐ రీజినల్ ఆఫీసు మేనేజర్ సురేష్ కుమార్ , వేణు, వ్యాపారవేత్త కొంజేటి ప్రసాద్ పాల్గొని విద్యార్థిని,విద్యార్థు లు మంచి క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోదించాలని తెలియజేశారు.విద్యార్థిని, విద్యార్థులకు వారి అకడమిక్ లో సాధించినటువంటి మార్కులకు గాను బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి ఉషా చంద్రిక, జి 1 క్యాంపస్ డీన్ పాతూరి వెంకటేశ్వర్లు, జి 2 డీన్ వెంకటేశ్వర్లు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి జయంతి కార్యక్రమం




**కందుకూరు పెన్ పవర్, మార్చి 16**

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మహనీయులు పొట్టి శ్రీరాములు తుది శ్వాస వరకు ఆంధ్రజాతి ఐక్యత కోసం పోరాడారు అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో బుర్రా ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, గంగిరెడ్డి, వల్లూరి కోటేశ్వరరావు, బ్రహ్మానందం, పాశం కొండయ్య, పిడికిటి శంకర్, రహీం, తల్లపనేని గోపి, జిల్లెల్లమూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి తెదేపాలో 10 కుటుంబాలు చేరిక



**కందుకూరు పెన్ పవర్, మార్చి 16**

గుడ్లూరు మండలం లోని ఏలూరుపాడు పంచాయతీ నుండి వైఎస్సార్సీపీ పార్టీ ని వీడి 10 కుటుంబాలు ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెదేపాలో చేరారు. ఏలూరుపాడు సర్పంచ్ స్వర్ణ చెన్నమ్మ తో పాటు, స్వర్ణ కొండయ్య, స్వర్ణ ప్రకాశరావు, స్వర్ణ వెంకటేశ్వర్లు, పొనుగోటి మల్లికార్జున, ఎరమాల శ్రీనివాసరావు, పొంతగాని ధర్మయ్య, పర్రే వెంకయ్య, స్వర్ణ మల్లికార్జున, స్వర్ణ బ్రహ్మయ్య తదితరులు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాలనా దక్షతకు, ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఆకర్షితులై తాము వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ప్రసాద్, పుల్లయ్య, నరాల మాలకొండా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

**అర్ధవీడులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఈ ఓ పిఆర్ డి , పి.ఎస్**






**అర్ధవీడు, పెన్ పవర్ , మార్చి 16**

అన్ని పంచాయతీలలో మార్చి ఆఖరికి వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని ఈ ఓ పి ఆర్ డి కె వీరరాజు తెలిపారు. ఆదివారం పంచాయతీ కార్యదర్శి బి ఏడుకొండలు తో అర్ధవీడు గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయని పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పన్ను వసూలు చేయడంతో పాటు వాటిని ప్రభుత్వానికి జమ చేయడం అంతే ముఖ్యమన్నారు. అన్ని పంచాయతీలలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి పన్ను వసూలు జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. శానిటేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రాత్రి సమయంలో కూడా వీధుల వెంట తిరిగి ఇంటి పన్ను చెల్లించే విషయమై ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు.

# నా అజెండా కందుకూరు అభివృద్ధి మాత్రమే

**నేనేంటో చంద్రబాబుకి, ప్రజలకు తెలుసు**

**గతంలో ఓడించేందుకు కుట్ర చేసిన**

**వారే ఇప్పుడు రాళ్లు వేస్తున్నారు**

**నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్నా**

**హామీలన్నీ నెరవేర్చాకే 2029 లో ఓట్లు అడుగుతా**

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**






**కందుకూరు పెన్ పవర్, మార్చి 16**

నా అజెండా కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మాత్రమేనని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నా అజెండా అని, ఎవరికో భయపడి రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. తన వ్యక్తిత్వం ఏంటన్నది ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసన్నారు. తనంటే గిట్టనివార, తనపై కావాలనే విషప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని వ్యాఖ్యానిస్తూ, తాను నిరంతరం ప్రజల కోసమే పని చేస్తానని, వారికి మాత్రమే జవాబుదారీగా ఉంటానని ఆయన అన్నారు. రామాయపట్నం పోర్టుకు సంబంధించి రైతులకు నష్ట పరిహారం విషయంలో తాను వారికి పూర్తిగా అండగా నిలిచానని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. నష్టపరిహారం పెంచి ఇవ్వాలని కోరుతూ మంత్రులను, ఉన్నతాధికారులు అనేకసార్లు కలిశానన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని మాత్రమే పోర్టు వారిని కోరానన్నారు. పోర్టు పనులను ఒక కొత్త సంస్థ దక్కించుకుని 20 రోజులు కూడా కాలేదని, ఇంతలోనే తాను వారిని బెదిరించినట్లు రావడం పూర్తిగా అవాస్తవమన్నారు. కర్లపాలెం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో ప్రజలకు నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు వల్ల భూములిచ్చిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వారికి న్యాయం చేయాలంటూ మంత్రులను ఉన్నతాధికారులను అనేకసార్లు కలిశానన్నారు. పోర్టుకు భూములు ఇచ్చినవారికి అన్ని విధాలా న్యాయం జరిగేంతవరకు నిరంతరం ప్రయత్నిస్తానని, అందులో ఏమాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నిర్వాసితులకు మంచి ప్యాకేజీ అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. నేను కందుకూరు ఇంచార్జిగా వచ్చినప్పటి నుంచే తెరవెనక కుట్రలు మొదలయ్యాయని , తనకు బీఫామ్ రాదంటూ కొన్ని పత్రికలు రాశాయని గుర్తు చేశారు. టికెట్ వచ్చాక ఎన్నికల్లో ఓడించడానికి కూడా ప్రయత్నాలు చేశారన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, ఇప్పుడు విష ప్రచారాలు మొదలుపెట్టారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ అసత్య ప్రచారాల వెనక ఎవరున్నారో అందరికీ తెలుసన్నారు. వారి కుట్రలను ప్రజలు ఎంత మాత్రం నమ్మబోరని ప్రజల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్తానని, తెర వెనక కుట్రలు చేస్తున్న వారికి సరైన సమయంలో సమాధానం చెబుతానని నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఏదేదో జరిగిపోతోందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని, తనపై అవాకులు చవాకులు పేలుతున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. అవన్నీ ప్రజల కోసమే భరిస్తున్నానని చెప్పారు. లక్ష్మీనరసింహస్వామి భక్తుడినైన తనను, ఆయనే సన్మార్గంలో ముందుకు తీసుకువెళతాడని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గం ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నెరవేర్చి, 2029 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన 8 నెలల కాలంలోనే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల కందుకూరు వచ్చినప్పుడు నియోజకవర్గంలోని 19 పంచాయితీల్లో తాగునీటి సమస్య గురించి వివరించగా, ఆయన తక్షణమే స్పందించి 22 కోట్ల రూపాయలు మంజూరు చేశారని చెప్పారు. కందుకూరు మున్సిపాలిటీ కూడా చంద్రబాబు నాయుడు 50 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీకి కట్టుబడి రెండు రోజుల క్రితమే తొలి విడతగా 5 కోట్లు మంజూరు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.కొండముడుసుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో అప్రూవల్ వచ్చిందన్నారు. సిటిఆర్ ఐ నుండి వాసవి నగర్ వరకు రోడ్డు విస్తరణ త్వరలో జరుగుతుందని, 8 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్. కింద 27 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 120 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాలు అందించామని చెప్పారు.

ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, సవిడిబోయిన వెంకటకృష్ణ, కూనం నరేంద్ర, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న తానికొండ











**కందుకూరు, పెన్ పవర్ మార్చి 16:**

పట్టణంలోని గుర్రం వారిపాలెం నకు చెందిన తానికొండ శ్రీనివాసులు వైయస్సార్సీపిని వీడి ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలోకి చేరుతున్నారని అన్నారు. తానికొండ శ్రీను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని గజమాలతో ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల పొడపాటి నరసింహం, టెలికాం బోర్డ్ మెంబర్ గుర్రం మాల్యాద్రి, మాజీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, మేడ మల్లికార్జున, వీరా స్వామి బత్తిన వెంకయ్య,షేక్ మూస, చనుమోలు శ్రీధర్, బల్లిపల్లి మాల్యాద్రి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఆరోగ్యానికి సేంద్రియ వ్యవసాయం ఉత్పత్తి





**కందుకూరు పెన్ పవర్, మార్చి 16:**

ఆరోగ్యమే మహాభాగ్యం నానుడికి వాస్తవికత చెంతకు తేవాలంటే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలని రైతు నేస్తం మ్యాగజైన్ ఎడిటర్, ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ వెంకటేశ్వరరావు ఉద్బోధించారు. గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలంలోని కొర్నెపాడు గ్రామంలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆవరణలో సేంద్రీయ పంటల సాగు, ఉత్పత్తులను పరిశీలించేందుకు శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినులు వెళ్లారు. ప్రాంగణంలోని మీటింగ్ హాల్ లో ఆయన విద్యార్థిను లతో సమావేశమయ్యారు. సేంద్రియ ఉత్పత్తుల పట్ల సామాన్య ప్రజానీకం అవగాహన పెంచుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన హితవు చెప్పారు. ప్రస్తుతం మనం తినే ఆహారం వల్ల చిన్న వయసులోనే ప్రాణాంతక వ్యాధులు ఎదురవుతున్న విషయాన్ని కార్పొరేట్ వైద్యశాలల నిపుణుల ద్వారా అవగతం చేసుకోవచ్చున్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ లో వందలాది ఎకరాలలో రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకుండా ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల పంటలను ఆయన సహా చరులు విద్యార్థులకు వివరించారు. సామలు, అరికలు తదితర గింజల అన్నాన్ని మధ్యాహ్నం విద్యార్థులు అందించారు.

ఉపాధికి తోడ్పాటు: భవిష్యత్తు కేంద్రీయ వ్యవసాయ%ళి% ప్రధానమై కీలక పాత్ర పోషించుచున్నదని తద్వారా సాఫ్ట్వేర్ కన్నా మెరుగైన ఉపాధికి అవకాశాలు లభిస్తాయని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం లక్ష్మణరావు, అకడమిక్ ఇంన్ చార్జ్ ఎస్.ఎన్ మీరవాలి, బాలికల ప్రతినిధి యు.చందన పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలి

## కార్యకర్త కష్టానికి తగిన గుర్తింపు ఖాయం -దద్దాల నారాయణ యాదవ్, గంగసాని హుస్సేన్ రెడ్డి









**పామూరు, పెన్ పవర్, మార్చి16.**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీలకు సంబందించి ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిధిగా కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన వైసీపీ నాయకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, కదిరి బాబురావు, వైసీపీ సీనియర్ నాయకులు అందరితో కలిసికట్టుగా ముందుకు వెళ్తానని ఎవరితో విబేధాలు లేవని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అన్ని మండలాలకు కమిటీలను నియమిస్తున్నాము దానిలో భాగంగా మొదటిగా పామూరు మండలంలో మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. తాను నిత్యం పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన కార్యకర్తలను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ఆశగా చూపి మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చారన్నారు. అలాంటి మోసపూరిత హామీలను నాయకుడు వై. యస్.జగన్ మోహన్ రెడ్డి ఏప్పటికీ ఇవ్వరని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతానికి పార్టీ శ్రేణులందరూ కృషి చేయాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా రెప రెపలాడే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలని, కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని అందరికీ అండగా ఉంటానని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. జగనన్నను మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. జగంగసాని హుస్సేన్ రెడ్డి

**మండల పార్టీ అధ్యక్షులు...:** మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో కులాలకు, పార్టీలకు అతీతంగా అందరికీ పథకాలు అమలు చేశామని, కానీ సూపర్ సిక్స్ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ వాటిని అమలు పరచలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మన ప్రభుత్వం హయాంలో కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయామని ఈ సారి మొదటి ప్రాధాన్యత కార్యకర్తలు ఇస్తామన్నారు. నాకు మరొక్కసారి మండల పార్టీ అధ్యక్షులు బాధ్యతలు అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, మండల నాయకులు మరియు కార్యకర్తలందరిని కలుపుకొని పోతూ రాబోయే ఎన్నికల్లో కనిగిరి శాసనసభ్యునిగా దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం నిరంతరం కష్టపడుతానని గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మండల కమిటీ 22 విభాగాల అధ్యక్షులను మరియు పామూరు టౌన్ కు సంబందించి 5 విభాగాల అధ్యక్షులను సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి గ్రామ కమిటీ సభ్యుల పేర్లు చదివి అందరికి పరిచయం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు వైసీపీ నాయకులకు పూలమాల వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి. గంగసాని లక్ష్మి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఏఎంసీ చైర్మన్ షేక్ చాంద్ బాషా, పట్టణ ఉప సర్పంచ్. వై.వి. సాయి కిరణ్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్. గయాజ్, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, పోలినేని శ్రీనివాసులు, షేక్ షబ్బీర్, జొన్నలగడ్డ గోవిందయ్య, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణా రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, గోడి నారాయణరెడ్డి, మెడబలిమి గురవయ్య,గట్లా శివకుమారి, మెడబలిమి ఆదిలక్ష్మి, రెక్కల అనిత, పిరికిటి సుబ్బరత్తమ్మ , గాయకవాడ సుభాషిని, పద్మ, గంధం యేసురత్నం, చేనికల శ్రీనివాసులు, రేగలగడ్డ నాగరాజు, తాళ్ల నాగేశ్వరరెడ్డి, కరణం వెంకటరావు, బద్రి రంగారెడ్డి, షేక్. బారా షరీఫ్, నాయబ్ రసూల్(యం80) , మోరబోయిన రాధాకృష్ణ, పైడాల వెంకటరెడ్డి, రెక్కల వెంకటేశ్వర రెడ్డి, తాతపూడి రాము, పోతుల రమేష్, శ్రీరామ్ శ్రీనివాసులు, ఈనాడు హాజీ, బివి రెడ్డి, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దూలూరి మహేష్, గుంటుపల్లి నాగేశ్వరావు, గుంటుపల్లి సుబ్బరామయ్య,పుట్లూరి రవీంద్ర,పేరం కొండారెడ్డి, కందుల శివరామిరెడ్డి, ఉడుముల ఆదినారాయ రెడ్డి, బత్తుల మస్తాన్ రెడ్డి, కోటపాటి వెంకట స్వామి రెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, కోటపాటి రమణారెడ్డి, కోట వెంకట కృష్ణారెడ్డి,కోడూరి రామసుబ్బారెడ్డి, తాతిరెడ్డి రాజశేఖర్, గోవిందు కొండారెడ్డి, మొగల్లూరి మాల్యాద్రి, నాగభూషణం, నీలం వెంకటరమణయ్య, నక్కా మాల్యాద్రి రెడ్డి, పోలు సుధాకర్ రెడ్డి, మూలే కోటిరెడ్డి, దండు రామకృష్ణ, తవ్వ మాలకొండారెడ్డి, కాశిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మిరియం రామారావు, మిరియం పరమేశ్వరరావు, చల్లా నారాయణ, సీదనబోయిన గిరిబాబు, కోటపాటి మాలకొండయ్య, బెజవాడ సురేష్,గంధం శాంసన్,బద్దిపూడి కృఫాదానం, సీదనబోయిన పెద్దన్న, కాకు ఆదినారాయణ, ఎలిక అచ్చయ్య, మన్నం మాధవ, మాదల మహేశ్వర రావు,పాలేటి ప్రేమకుమార్,చెనికల వెంగళరావు, తుపాకుల ఆంజనేయులు, మారాంరెడ్డి మాలకొండారెడ్డి,శేసిరెడ్డి, పీక్కిలి మస్తానయ్య, సుత్తినేని రమణయ్య,బత్తుల మస్తాన్ రెడ్డి,కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి,షేక్ రసూల్,సిటిజెన్ రసూల్,తోలుసూరి నరసింహ, గద్దె మల్లేశ్వర రావు,ఆవుల రామకృష్ణ, అర్జున్ రెడ్డి,బోయల్ల మహేష్,బోయల్ల తిరుపతిరెడ్డి, బోయల్ల సురేష్,వేముల మాల కొండయ్య,కోటపాటి బాలిరెడ్డి, పిరికిటి వెంకట నారాయణ బాధభాగ్ని రాజు,యోహాన్ ,షేక్ నాయబ,ఇర్రి వెంకటేష్,ఈర్ల శ్రీను, కంటూ కేశవ్,గడ్డి పెద మహా లక్ష్మయ్య,షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా విద్యాధికారి కె. కిరణ్ కుమార్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 16**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాధికారి కె. కిరణ్ కుమార్ చెప్పారు. ఇందుకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆదివారం విద్యాశాఖ ఏ.సి. శివకుమార్ కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు.;పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 183 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. వీరిలో బాలురు 14,994 మంది, బాలికలు 14,608 మంది ఉన్నట్లు వివరించారు. విద్యార్థులలో 28176 మంది ఇంగ్లీష్ మీడియం, 1423 మంది తెలుగు మీడియం, మరో ముగ్గురు ఉర్దూ మీడియం వారు ఉన్నట్లు డీ.ఈ.వో. తెలిపారు. గత ఏడాది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని వందమంది విద్యార్థులు ఈసారి పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి అనుమతించటానికి 30 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షి%ళి%చే%ళి%దుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను, పరీక్షల సామగ్రిని సరఫరా చేయడానికి 12 మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్లు వివరించారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలోనూ మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది హాజరవుతారని, వీరి కోసం 23 కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.



ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం కూడా రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాసే కేంద్రంలోనే కొన్ని గదులను కేటాయించినట్లు తెలిపారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పుకార్లను వ్యాప్తి చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీ.ఈ.వో. హెచ్చరించారు.

# మైనర్లు వాహనాలు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు

## టి కిషోర్ బాబు (సబ్ ఇన్స్పెక్టర్ పామూరు)



**పామూరు,పెన్ పవర్, మార్చి 16.**

మైనర్ యువకులు ద్విచక్ర వాహనాలను నడిపితే నడిపిన యువకులే కాకుండా వారి తల్లిదండ్రుల పై కూడా కేసులు నమోదు చేస్తామని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం బైకులు వినియోగిస్తున్న పలువురు మైనర్ యువకులకు వారి తల్లిదండ్రులకు ఎస్ ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని, త్రిబుల్ రైడింగ్ చేసిన, హెల్మెట్ వినియోగించకపోయినా చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఠాగూర్ డాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ ఆకుపాటి



**పామూరు,పెన్ పవర్,16.**

పట్టణం నెల్లూరు రోడ్డు నందు జాతీయ రహదారి 565 దగ్గర ఆదివారం నూతనంగా ప్రారంభించిన ఠాగూర్ డాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్.ఈ కార్యక్రమంలో ఆవుల రవణమ్మ, ఓ నాగయ్య, మల్లికార్జున, వాడే బ్రదర్స్, ఆవుల సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దు

## ఎంపీపీ గంగసాని లక్ష్మి

## ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య






**పామూరు, పెన్ పవర్, మార్చి16.**

వేసవి లో తాగునీరు ఎదుటి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీపీ గంగసాని లక్ష్మీ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఆదివారం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో. ఎల్. బ్రహ్మయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కోఆప్షన్ మచ్చ నాయబ్ రసూల్ మాట్లాడుతూ బాలికల ఉన్నతపాఠశాల మంజూరుచేయించాల ఉర్దూపాఠశాలను విలీనం చేయకుండా చూడాలని కోరగా, అదేవిధంగా తాతాయపల్లెలో పాఠశాల భవనం శిదిలావస్తలో ఉందని సర్పంచ్ రాధాకృష్ణ తెలపగా దీనిపై ఎంఈఓ డి.వి.సుబ్బారావు మాట్లాడుతూ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారంచేస్తామన్నారు. మోపాడు రిజర్వాయర్నీటిని రాత్రివేళల్లో వృథాగా వదలుతున్నారని ఇరిగేషన్ అధికారుల దృష్టికితేగా బాద్యులపై పోలీసే కేసుకు సిఫారసుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లారెడ్డి పాలెంలో వ్యవసాయ మోటార్ చోరీ



**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 16**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న పంట పొలాల్లో రాత్రుల పూట మోటర్లు దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి.శనివారం రాత్రి ఆతిన వెంకట్రావు పొలంలో ఒక మోటర్ దొంగతనం జరిగింది గతంలో కూడా అతని రెండు మోటర్లు దొంగలించారు దానిమీద ఆయన వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు.గత రెండు నెలల నుండి ఈ ప్రాంతంలో దాదాపు 20 మోటార్లు చోరీ అయినందున పోలీసులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఎడ్లు బండ లాగుడు పోటీలో అపశృతి

బండ లాగుతూ ఎద్దు మృతి

విషాదంలో ఎడ్ల యజమాని

విషాధచాయలు అలముకున్న ఎడ్లు బండ లాగు కోర్టు

కన్నీరు మున్నీరుగా రైతులు





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 16**

గిద్దలూరు మండలం నరవ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అలయకమిటీ ఎడ్లు బండ లాగుడు పోటీను నిర్వహిస్తున్నారు , ఈపోటీలో వృషభరాజం బండ లాగుతూ ఆకస్మికంగా కుప్పకూలి ఆక్కడి కక్కడే మృతి చెందడంతో కోర్టు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈఎద్దు ఖరీదు 6 లక్షల రూపాయలు ఉంటుందని చెపుతున్నారు. ఆదివారం పెద్ద సైజు ఎద్దుల పోటీలను నిర్వహించారు. ఇందులోసాయంత్రం ఎడవకాడి గా తర్లు పాడు మండలం బొడ్డుచెర్ల గ్రామనికి చుండి కృష్ణా రెడ్డి కి చెందిన ఎడ్ల జతను కట్టారు. ఈజత ఎడ్లు షుమారు మూడు రౌన్స్ కోర్టులో బండ ను లాగాయి నాల్గవ ట్రిప్పు తిరిగే సమయంలో జతలోని ఒక ఎద్దు గుండె పగిలి అక్కడి కక్కడే నేలపై కుప్పకూలింది యజమాని గమనించగా మృతి చెందినట్లు తెలిపాడు మృతి చెందిన ఎద్దు రూ 6లక్షలు ఉంటుందని తెలిసింది . ఆకస్మాత్ గా ఎద్దు మృతి చెందడం తో ఎడ్ల యజమాని కృష్ణా రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు.

## మండల కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు..

### గంగసాని హుస్సేన్ రెడ్డి మండల అధ్యక్షులు

**పామూరు,పెన్ పవర్, మార్చి16.**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కమిటీలకు సంబంధించి కార్యకర్తల సమీక్ష సమావేశంలో మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోని జయప్రదం చేసినందుకు పేరు పేరునా మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన

# కూటమి నాయకులు





**చీరాల, పెన్ పవర్, మార్చ్ 16**

ప్రాణ త్యాగంతో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన అమరజీవిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కూటమి నాయకులు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు చీరాలలోని కామదేను కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ అహింస పద్ధతిలో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులు శ్రీపొట్టి శ్రీరాములని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధకుడిగా శ్రీపొట్టి శ్రీరాములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తమిళనాడులో మిలితమైన తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను గుర్తించడమే గాకుండా, విశేషంగా పోరాడిన గొప్ప యోధుడన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 50 రోజులకు పైగానే ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రం కావాలని చేపట్టిన పోరాటంలో తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. మానవులకు సాధ్యం కాదేమో అనిపించేలా పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టారని వివరించారు. సమాజంలో నేటి యువత ఆయన కృషిని గుర్తించలేకపోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ రాజధానిగా 60 ఏళ్ళు గడిచిన తదుపరి మరో ఉద్యమం పైకి లేవడంతో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలుగా విడిపోయిందన్నారు. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఏర్పడిన ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలోకి రానుందన్నారు. పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి కలిగించాలని పాఠ్యాంశాలలో ఉంచినప్పటికీ యువత గుర్తించలేక పోతుందన్నారు. తెలుగు రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాముల కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల బీసీ సెల్ అధ్యక్షులు కౌతరపు జనార్ధన్ , ఎంఆర్ఎఫ్ రమేష్ , ఉల్లిపాయల సుబ్బయ్య, బిజెపి నాయకులు చంద్ర , జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్ , కొండు రత్నబాబు , తలబ్రోలు నాగేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్లు , తెలుగుదేశం జనసేన , బిజెపి నాయకులు , కార్యకర్తలు , శ్రేయోభిలాషులు , సన్నిహితులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు

# 124వ జయంతి వేడుకలు



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 16:**

మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఎయిర్టెల్ చిన్నా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, పూర్వము మనం మద్రాసు రాష్ట్రంలో కలసి ఉండేవారమని అక్కడ ఉన్న మదరాశీయులు మన తెలుగువారిని మన తెలుగు భాషను అనేక రకాలుగా అవహేళన చేయుచూ, చిన్న చూపు చూసేవారని, ఈ అవమానాలను సహించలేనటువంటి పొట్టి శ్రీరాములు ప్రభుత్వానికి ఎన్నోసార్లు తెలుగు వారికి జరుగుతున్న అవమానాలను గురించి వివరించడం జరిగిందన్నారు. అయినప్పటికీ తమిళ ప్రభుత్వం తెలుగువారిని చిన్నచూపు చూసేవారని, ఇది సహించలేని శ్రీ పొట్టి శ్రీరాములు, మా తెలుగువారికి ప్రత్యేక తెలుగు రాష్ట్రం కావాలని 58 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని మనకు సాధించి, అమరజీవిగా ప్రతి ఒక్క ఆంధ్రుడి హృదయాలలో నిలిచిపోయారని అలాంటి మహనీయుడుని ఆర్యవైశ్యులే కాకుండా ప్రతి ఒక్క ఆంధ్రుడు స్మరించుకోవాలని ఆ మహనీయుని యొక్క జయంతిని, వర్ధంతిని ఆంధ్రులు అందరు జరుపుకోవాలని ఆయన యొక్క ప్రాణ త్యాగంతో ఏర్పడిన తెలుగు రాష్ట్రంలో నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని చిన్నా తెలియజేశారు. అనంతరం గ్రామస్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి.గరటయ్య , ట్రెజరీ చీదెళ్ల శ్రీనివాసులు ఆలాగే గుడ్లూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మరియు గుడ్లూరు మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేటి యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**పామూరు,పెన్ పవర్, మార్చి16**

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద దేవస్థానం పాలకమండలి వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, టిడిపి నాయకులు పందిటి హరీష్, మెంటా నరసింహారావు దేవస్థాన పాలకమండలి సభ్యులతో కలిసి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పట్టుదల, దృఢ చిత్తం, సంకల్పం ఎప్పటికీ ఆదర్శనీయం. ఆచరణీయం. ఆ మహానుభావుని స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి, సమున్నత ప్రగతికి అంకితమవుదాంమని వారు పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ వల్లి బుజ్జిజ్జేశ్వర స్వామి కాంప్లెక్స్ దగ్గర ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆధ్వర్యంలో లడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను,బిజెపి నాయకులు కొత్తూరు హరగోపాల్, యస్. శివకృష్ణ, కోటా సురేష్, ఈ కోటిరెడ్డి, ఎస్ డి అమీర్, షేక్ . ఖాజ రహమతుల్లా, బండ్ల నారాయణ, పాలపర్తి రమణయ్య, సోమిశెట్టి శ్రీను, జనసేన మండల అధ్యక్షులు ఏడుకొండలు, సాయి, ఆర్యవైశ్య నాయకులు కోట నరసింహారావు, గాదంశెట్టి గురు, కే సుబ్రహ్మణ్యం, కే మధు తదితరులు పాల్గొన్నారు.


## వైసీపీకి మరో షాక్.. 'గుంటూరు' మిస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నేతల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అవుతోంది. స్థానిక సంస్థల్లో అధికారంలో కొనసాగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదువులు ఉన్నా వైసీపీ నేతలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు. దీంతో పవర్ లేని పోస్టులు ఎందుకంటూ స్వయంగా తప్పుకుంటున్నారు. కూటమి పార్టీల పక్కా స్కెచ్ తో పొమ్మనలేక పొగబెడుతున్నాయని కూడా అంటున్నారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంకో ఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్లు తప్పుకోవాల్సివస్తోందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణ గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు అని చెబుతున్నారు. నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన కావటి మనోహర్ నాయుడు తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా వైసీపీని త్వరలో వీడుతానని ప్రకటించారు. ప్రస్తుతానికి తన రాజీనామాను కలెక్టరుకు పంపినా, పార్టీకి మాత్రం ఇంకా రాజీనామా చేయలేదు. మేయర్ రాజీనామాను కలెక్టర్ ఆమోదించిన తర్వాత పార్టీకి రాజీనామా చేస్తారని ఆయన కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చాక గుంటూరు రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. టెక్నికల్ గా వైసీపీకి బలం ఉన్నప్పటికీ ఎక్కువ మంది కార్పొరేటర్లు టీడీపీకి మద్దతు ప్రకటించారు. దీంతో ఇటీవల నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులే గెలిచారు. అదేవిధంగా మేయర్ మనోహర్ నాయుడి మాటకు ఏ మాత్రం విలువ లేకుండా చేస్తున్నారని అంటున్నారు. మేయర్ ఆదేశాలను కమిషనర్ ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు మేయర్ డ్రైవర్ ను తప్పించడంతోపాటు ఆయనకు తెలియకుండా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అవమానిస్తున్నారని ఆవేదనతో మనోహర్ నాయుడు రాజీనామా చేసేశారు. ఇంకోఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్ పీఠంపై కూర్చొని అవమానాలు భరించేకన్నా తప్పుకుని హాయిగా ఉండటమే మేలన్న ఆలోచనతో కావటి తన పదవికి రాజీనామా చేశారంటున్నారు. వాస్తవానికి ప్రస్తుతం టీడీపీలోకి జంప్ చేసిన కార్పొరేటర్ల బలంతో మేయర్ పై అవిశ్వాసం పెట్టి ఆయనను పదవి నుంచి దించే అవకాశం టీడీపీకి ఉందని చెబుతున్నారు. కానీ, ఆ పార్టీ మేయర్ పై అవిశ్వాసం పెట్టకుండా, ఆయనే తప్పుకునేలా స్కెచ్ వేసిందని అంటున్నారు. పొమ్మనలేక పొగబెట్టే విధంగా మేయర్ మాటకు విలువ లేకుండా చేయడం, ఆయనకు సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ వ్యవహారాలు సాగిపోవడంతో మేయర్ ను అవమానించినట్లైందని అంటున్నారు. దీంతో అవమానాలు భరించలేక మేయర్ స్వచ్ఛందంగా తప్పుకున్నారని ప్రచారం జరుగుతోంది.

కాగా, కమ్మ సామాజికవర్గానికి చెందిన మేయర్ కావటి మనోహర్ నాయుడు వైసీపీపైనా అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను చిలకలూరిపేట నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో సుమారు 77 వేల ఓట్లు తెచ్చుకున్న కావటి, ఎన్నికల అనంతరం ఇన్చార్జిగా కొనసాగాలని భావించారు. అయితే ఎన్నికల అనంతరం మాజీ మంత్రి విడదల రజినికి తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం కూడా కావటి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. తనకు ఆశ పెట్టడమే కాకుండా, గత ఎన్నికల్లో పోటీకి దించి ఆర్థికంగా నష్టపోయేలా చేశారని పార్టీపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతోనే మేయర్ పదవికి రాజీనామా చేయడంతోపాటు పార్టీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారని మనోహర్ నాయుడు అనుచరులు చెబుతున్నారు. మేయర్ రాజీనామాతో గుంటూరు కార్పొరేషన్ కూటమి చేతికి చిక్కినట్లైనని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వైసీపీ డోర్స్ ఓపెన్.....చేరేది ఎవరు ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో విపక్ష పాత్రలో వైసీపీ ఉంది. ఆ పార్టీ గత తొమ్మిది నెలలుగా పరిమితమైన ప్రతిపక్ష పాత్రనే పోషిస్తోంది. క్యాడర్ లో ఇంకా జోష్ రావడం లేదు. లీడర్లలో నిస్తేజం అయితే వీడడం లేదు. అయితే కూటమి ప్రభుత్వం పది నెలల పాలన మీద ఇపుడిపుడే జనాలకు ఒక స్పష్టత వస్తోంది. ప్రయారిటీలు కూడా తెలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్న కొన్ని సెక్షన్లలో అయితే తమ హామీలు తీరడం లేదని వైరాగ్యం వస్తోంది. దాంతో ఏమైనా గ్రాఫ్ వైసీపీ వైపు మళ్ళుతుందా అన్న చర్చ ఉంది. ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ మీద అలిగి ఆ పార్టీ టికెట్లు ఇవ్వలేదని కోపగించి పార్టీని ఎన్నికల ముందు వీడి వెళ్ళిన వారు కాస్తా ఇపుడు కొందరైనా వెనక్కి రావాలని అనుకుంటున్నారుట. నిజం చెప్పాలంటే వీరంగా వైసీపీకి చెందిన వారే. వారే అయిదేళ్ళ పాటు అధికారంలో ఉన్నారు. అయితే కూటమి పార్టీలలో చేరితే తమకు అధికారంలో వాటా దక్కుతుందని భావించారు. ఆ విధంగా వారు ఆ వైపునకు వెళ్ళారు. కానీ అధికారంలోకి కూటమి వచ్చింది కానీ అక్కడ పదవులకు బోలెడన్ని లెక్కలు ఉన్నాయి. ఏ పదవి వచ్చినా మూడు పార్టీలూ సర్దుకోవాలి. పైగా అనేక సమీకరణలు పనిచేస్తాయి. దాంతో బయట నుంచి వెళ్ళిన వారికీ మరీ ముఖ్యంగా వైసీపీలో అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన వారికి పదవులు ఇవ్వడం అంటే అసలు కాని పనిగా ఉంది. దాంతో వారిలో కొందరికి తొందరగా జ్ఞానోదయం అయి ఘర్ వాపసీఎ అన్నట్లుగా వెనక్కి రావాలని చూస్తున్నారుట. అలా చూస్తే కనుక అనంతపురం జిల్లా రాయదుర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తిరిగి వైసీపీ వైపు చూస్తున్నారని అంటున్నారు. ఆయనకు ఎన్నికల ముందు టికెట్ ఇచ్చేందుకు జగన్ నిరాకరించారు. దాంతో ఆయన ఆవేశపడి బీజేపీలో చేరారు. ఇపుడు అక్కడ ఉండలేక ఆయా వైసీపీ నీడకు రావాలని చూస్తున్నారు. ఆయన తాను వైసీపీలో చేరుతాను అని కబురు పంపారని తెలుస్తోంది. ఆయనను చేర్చుకోవడానికి జగన్ ఓకే చెప్పారని అంటున్నారు. ఒక మంచి ముహూర్తం చూసి ఆయన మెడలో కండువా కప్పి తిరిగి పాత సభ్యుడిగా చేర్చుకోవడానికి చూస్తున్నారుట. ఆయన ఒక్కరే కాదు చాలా మంది రాయలసీమలో వైసీపీ నుంచి ఇతర పార్టీలలో చేరారు. వారిని కూడా చేర్చుకోవడానికి వైసీపీ చూస్తోంది అని అంటున్నారు. ఈ విధంగా వైసీపీ ద్విముఖ వ్యూహంతో ఉంది అని అంటున్నారు. ఒక వైపు వైసీపీ పాత కాపులను తీసుకుంటూ మరో వైపు కాంగ్రెస్ లోని నేతలను రప్పించుకుంటూ వైసీపీ బలంగా ఉందని చాటి చెప్పాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కూటమిలోని పార్టీల నేతలు అయితే ఇప్పట్లో రారు అని వైసీపీ డిసైడ్ అయింది అని అంటున్నారు. కానీ నాలుగేళ్ళకు పైగా కూటమిని అధికారం ఉంది. దాంతో వారు వచ్చేది ఉండదని అంటున్నారు. ఈ నేపధ్యంలో వైసీపీ డోర్స్ అన్నీ ఓపెన్ చేసి మరీ వచ్చే వారిని వచ్చినట్లుగా చేర్చుకోవాలని చూస్తోందిట. ఒక విధంగా వైసీపీలో వచ్చిన మార్పుగానే దీనిని చూస్తున్నారు. పార్టీని ఒకసారి వీడితే వారిని చేర్చుకోవడానికి వైసీపీ అధినాయకత్వం సుముఖంగా ఉండేది కాదు. కానీ ఇపుడు మాత్రం పార్టీ కోసం ఈ రకంగా చేస్తున్నారు అని అంటున్నారు. సో వైసీపీ డోర్స్ తెరిస్తే చేరేవారు ఎవరు అన్నదే పెద్ద చర్చగా ఉంది మరి.

# ఒక్క మీటింగ్... పవన్ ఇమేజ్ డౌన్




**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి అయ్యాక చాలా అట్టహాసంగా నిర్వహించిన ఆ పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిజంగా పార్టీకి దిశా నిర్దేశం చేసాయా. పార్టీలో కొత్త జోష్ ని తెచ్చాయా. లేక వివాదాల మయం చేశాయా. లేక పవన్ ఇమేజ్ పెరిగిందా తగ్గిందా అంటే దీని మీద అనేక చర్చలు అనేక విశ్లేషణలు వస్తున్నాయి. ఈ మీటింగ్ పవన్ ఇమేజ్ ని డౌన్ చేసింది అన్నదే మెజారిటీ విశ్లేషణలు చెబుతున్న మాట. పవన్ స్పీచ్ లో ఆవేశం ఉంది కానీ ఎన్నో అనవసర విషయాల కలగాపులగం ప్రస్తావనలు కూడా ఉనాయని అంటున్నారు. ఇక ఆయన ఈ సమావేశం నుంచి తాను బీజేపీకి గట్టి మద్దతుదారుడిని అని చెప్పదలచుకున్నారా లేక జాతీయ రాజకీయాలలో తన ప్రవేశం ఉంటుందని చాటాలని అనుకున్నారా అంటే ఏమో ఏమైనా అన్న మాటా వినవస్తోంది.

ఇక జనసేన ఆవిర్భావ సభ మీద సోషల్ మీడియా వేదికగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ చేసిన ఒక వీడియో అయితే ఇపుడు తెగ వైరల్ అవుతోంది. ఆయన పవన్ 12 ఏళ్ళ రాజకీయ ప్రస్థానాన్ని ఒక్క మాటలో ఎలా చెప్పారూ అంటే అంతా పొంతన లేని తనం, నిలకడ నిబద్ధత లేని తనం అని ఘాటుగా విమర్శించారు. ఒక నాయకుడు నిజాయతీగా తన గురించి తాను చెప్పే విషయాలలో సైతం పవన్ పొంతన లేకుండా మాట్లాడారు అని ఆయన ఆక్షేపించారు. తాను ఎక్కడ పుట్టాను అన్న దాని మీద కూడా ఆయన అనేక ఊళ్ళు చెప్పారని తాను ఎక్కడ చదువుకున్నాను అన్న దాని మీద కూడా అనేక విషయాలు చెప్పారని పవన్ గతంలో మాట్లాడిన వీడియో సాక్షిగా గుర్తు చేశారు.

ఇక పవన్ తనకు కులం లేదని మతం లేదని చెబుతూనే కాపులు తనకు ఓటేయాలని కోరడాన్ని కూడా తప్పుపట్టారు. తాను బాప్టిజం తీసుకున్నాను అని చెప్పిన ఆయన మైనారిటీలు క్రిస్టియన్ల ఓట్లు వేయించుకుని ఎన్నికల్లో గెలిచాక సనాతనీగా మారడాన్ని ఆయితే ఆయన ఘాటుగా విమర్శించారు. అదృష్టవశాత్తు ఏపీలో ప్రజలకు మతోన్మాదం లేదని వారు శాంతి కాముకులు కాబట్టే పవన్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నా ఏపీ బాగానే ఉంది అని అన్నారు. పవన్ గతంలో చెప్పిన సెక్యులరిజం, సోషలిజం అన్నవి ఏమయ్యాయని ఆయన నిలదీస్తున్నారు.

అసలు జనసేన పార్టీకి అంటూ ఒక సిద్ధాంతం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఒక వైపు కమ్యూనిస్టులమని, లెఫ్టిస్టులమని చెబుతూ చేగువేరా అని చెప్పుకుని తిరుగుతూ ఇపుడు చూస్తే ఈ రోజు హిందూత్వాన్ని ఒక రైటిస్టు పార్టీగా అనుసరిస్తున్నారని తప్పుపట్టారు. యువత ప్రజలు జనసేన వెంటపడి తన కాలాన్ని విలువైన జీవితాన్ని వృధా చేసుకోవద్దని ఆయన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున విన్నపం కూడా చేశారు. ఈ రోజున దేశంలో మైనారిటీలు క్రిస్టియన్లు భయపడే వాతావరణం ఉందని అన్నారు. పవన్ లాంటి వారే ఈ రకంగా ఎన్నో యూటర్నులు తీసుకోవడం పట్ల అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎక్కడైనా మెజారిటీల వైపు కాదు, మైనారిటీలకే అండగా ఉంటామని చెబుతారని అన్నారు.

ఇక ముప్పై వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారని పవన్ చెప్పి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతీ కేసు ఏమి చేశారని నిలదీశారు. ఆ శాఖలన్నీ మీ దగ్గరే ఉన్నాయి, వారిని ఎందుకు వెనక్కి తీసుకుని రాలేకపోతున్నారని ప్రశ్నించారు. వాలంటీర్ల పొట్ట కొట్టమని పది వేల జీతం ఇస్తామని చెప్పి ఇపుడు నయవంచనకు గురి చేశారని నిందించారు. నా పార్టీని నా వారితో నింపను అని చెప్పిన పవన్ నాగబాబుని ఎలా తీసుకుని వస్తున్నారని ప్రశ్నించారు. కులం లేదని చెప్పి రెండు మంత్రి పదవులు కాపులకు ఇచ్చారని పవన్ మీద విరుచుకునిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం రాగద్వేషాలు లేకుండా పాలిస్తామని చెప్పి కుటుంబానికి కాపుల కోసమే జనసేన పనిచేస్తోందని ఆయన తప్పుపట్టారు. సూపర్ సిక్స్ హామీలు నేరవేర్చి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. మీరు ఏ హామీలు ఇచ్చారో వాటి నుంచి తప్పించుకోలేరని ఆయన మండించారు. డీలిమిటేషన్ తెస్తున్నా పవన్ నోరు విప్పలేదని అన్నారు. పవన్ బీజేపీ ఉత్తరాది ఆధిపత్యాన్ని నిలదీయడం లేదని ఆయన ప్రశ్నించారు. మొత్తానికి చూస్తే ఒక్క మీటింగ్ తో పవన్ ఇమేజ్ డ్యామేజ్ అయిందా అన్న చర్చ అయితే సాగుతోంది.

సోషల్ మీడియా వేదికగా చాలా మంది పవన్ ప్రసంగాన్ని తప్పుపడుతున్నారు. చేగువేరా గురించి మాట్లాడే హక్కు పవన్ కి లేదని సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు ఘాటుగా రియాక్టు అయ్యారు. పవన్ పార్టీ దశ దిశా లేకుండా సాగుతోందని కూడా ఈ మీటింగ్ మీద అనేక మంది విమర్శలు చేస్తున్న నేపథ్యంలో నిజంగా ఈ సభ వల్ల పొలిటికల్ మైలేజ్ ఏమైనా వచ్చిందా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

# మహారాణా ప్రతాప్ వారసుడు ఇక లేరు.. వీరి చరిత్ర చూస్తే..



**హైదరాబాద్ పెన్ పవర్:** మేవార్ రాజకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజ్పుత్ రాజు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు, హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ అరవింద్ సింగ్ మేవార్ (81) ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయపూర్లోని సిటీ ప్యాలెస్లో తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో మేవార్ ప్రాంతంలో శోకసంద్రం అలుముకుంది. అరవింద్ సింగ్ మేవార్ చాలా కాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను మేవార్ రాజకుటుంబం అధికారికంగా ధృవీకరించింది. సోమవారం ఉదయపూర్లో అరవింద్ సింగ్ మేవార్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు రాజకుటుంబ సభ్యులు, ప్రముఖులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.

### హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ గా..

అరవింద్ సింగ్ మేవార్ హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఈ హోటల్స్ గ్రూప్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందింది. రాజస్థాన్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన హోటళ్లను అభివృద్ధి చేశారు. పర్యాటక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. అరవింద్ సింగ్ మేవార్ మరణం మేవార్ ప్రాంతానికి తీరని లోటు. ఆయన కేవలం ఒక రాజు వారసుడు మాత్రమే కాదు, ఆయన ప్రజలందరికీ ఆత్మీయుడు. ఆయన మరణ వార్తతో ఉదయపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నారు. అరవింద్ సింగ్ మేవార్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమైనది. ఆయన తన వారసత్వాన్ని గౌరవిస్తూనే ఆధునిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

### మహారాణా ప్రతాప్ వారసత్వం:

మహారాణా ప్రతాప్ సింగ్ (మే 9, 1540 – జనవరి 19, 1597) మేవార్ రాజ్యాన్ని పాలించిన గొప్ప రాజపుత్ర రాజు. ఆయన తన ధైర్యసాహసాలు, మొఘల్ చక్రవర్తి అక్బర్ యొక్క విస్తరణవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం కారణంగా భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హిందూ ధర్మం మరియు తన స్వతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవడానికి చేసిన అలుపెరగని ప్రయత్నాలు ఆయనను ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలిపాయి. మహారాణా ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్లోని కుంభల్గఢ్లో జన్మించారు. ఆయన తండ్రి మహారాణా ఉదయ్ సింగ్ %××%, మేవార్ రాజ్యాన్ని పాలించిన సిసోడియా రాజవంశానికి చెందినవారు. ఆయన తల్లి రాణి జీవత్ కన్వర్. ప్రతాప్ చిన్నప్పటి నుండి ధైర్యవంతుడుగా, బలవంతుడుగా పేరుగాంచాడు. ఆయన యుద్ధ విద్యలు, ఆయుధాల వినియోగంలో మంచి నైపుణ్యం సంపాదించాడు. 1572లో మహారాణా ఉదయ్ సింగ్ మరణించిన తరువాత ప్రతాప్ మేవార్ సింహాసనాన్ని అధిష్టించారు. ఆ సమయంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ భారతదేశంలోని అనేక రాజ్యాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నాడు. అనేక రాజపుత్ర రాజులు అక్బర్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. కానీ ప్రతాప్ మాత్రం తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచాలని నిశ్చయించుకున్నారు. మహారాణా ప్రతాప్ మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు. అక్బర్ అనేకసార్లు రాయబారులను పంపి ప్రతాప్ ను ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ ప్రతాప్ తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు. ఇది చివరికి మొఘలులకు , మేవార్కు మధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీసింది. మహారాణా ప్రతాప్ , మొఘల్ సైన్యానికి మధ్య జరిగిన అత్యంత ముఖ్యమైన యుద్ధం హల్దీఘాటి యుద్ధం. ఇది 1576 జూన్ 18న రాజస్థాన్లోని హల్దీఘాటి వద్ద జరిగింది. ఈ యుద్ధంలో మహారాణా ప్రతాప్ స్వయంగా తన సైన్యానికి నాయకత్వం వహించారు. ఆయన యొక్క నమ్మకమైన గుర్రం చేతక్ ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో మొఘల్ సైన్యం చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ , ఆయన సైనికులు అద్భుతమైన ధైర్యంతో పోరాడారు. అయితే, మొఘలుల సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో ఈ యుద్ధంలో మేవార్ ఓడిపోయింది. అయినప్పటికీ మహారాణా ప్రతాప్ మొఘలులకు లొంగిపోకుండా అక్కడి నుండి సురక్షితంగా తప్పించుకున్నారు. హల్దీఘాటి యుద్ధం తరువాత కూడా మహారాణా ప్రతాప్ మొఘలులతో తన పోరాటాన్ని కొనసాగించారు. ఆయన అడవులు , కొండ ప్రాంతాలలో తలదాచుకుంటూ మొఘల్ సైన్యంపై మెరుపు దాడులు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టారు. ఈ కష్ట సమయంలో ఆయనకు భిల్లులు , ఇతర గిరిజన తెగల ప్రజలు అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ తన సైన్యాన్ని తిరిగి నిర్మించుకున్నారు. ఆయన చిత్తూరు , ఇతర కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. తన జీవిత చరమాంకంలో ఆయన కొంతవరకు విజయం సాధించారు. తన రాజ్యంలో కొంత భాగాన్ని తిరిగి పొందగలిగారు. మహారాణా ప్రతాప్ 1597 జనవరి 19న 56 సంవత్సరాల వయస్సులో మరణించారు. వేటాడుతున్న సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఆయన గాయపడ్డారు, దాని కారణంగా ఆయన మరణించారు. మహారాణా ప్రతాప్ తన ధైర్యం, పట్టుదల , దేశభక్తికి ప్రసిద్ధి చెందారు. ఆయన మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించకుండా తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచడానికి చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఆయన భారతీయ చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా నిలిచిపోయారు. రాజస్థాన్లో ఆయనను ఒక దేవుడిగా భావిస్తారు. ఆయన గౌరవార్థం అనేక స్మారక చిహ్నాలు.. విగ్రహాలు నిర్మించబడ్డాయి. ఆయన కథ నేటికీ ప్రజల హృదయాలలో నిలిచి ఉంది. ఆయన వారసుడు మరణంతో వీరి చరిత్ర ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

# ఫీల్డ్ వదిలేస్తున్న దువ్వాడ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫైర్ బ్రాండ్ పొలిటీషియన్ అన్నది తెలిసిందే. ఆయన దూకుడుగా రాజకీయం చేస్తారని పేరు. ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాలో ఆయన కింజరాపు కుటుంబం మీద డైరెక్ట్ ఫైట్ అన్నట్లుగానే దశాబ్దాల నుంచి చేస్తూ వస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రజారాజ్యం నుంచి వైసీపీలో చేరారు. ఆయన ఎంపీగా ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం అయితే దక్కలేదు. ఆయనను ఎమ్మెల్సీగా జగన్ అవకాశం ఇచ్చి పెద్దల సభకు పంపించారు. అయితే అధికారంలో వైసీపీ ఉన్నపుడు ఆయన రాజకీయంగా ప్రత్యర్థుల మీద ఘాటు విమర్శలు చేశారు. దాని మీద కేసులు అయితే ఇపుడు వచ్చి పడుతున్నాయి. లేటెస్ట్ గా చూస్తే పవన్ మీద ఆయన హాట్ కామెంట్స్ చేశారు. దాంతో ఆయన మీద మళ్ళీ కేసులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుని జనసేన నేతలు కోరుకుంటున్నారు. మరో వైపు చూస్తే దువ్వాడ ఈ కేసులు పడిన తరువాత కొంత తగ్గినట్లుగా కనిపించారు. ఆయన ఎక్కడా మీడియా ముందుకు వచ్చి వైసీపీ తరఫున తన వాయిస్ అయితే వినిపించడం లేదు. మరో వైపు చూస్తే ఆయన తన భాగస్వామి మాధురితో కలసి వాకులా సిల్క్స్ అనే షోరూం ని హైదరాబాద్ లో ప్రారంభించారు.

పది కోట్ల రూపాయలతో ఈ షో రూం ప్రారంభం అయింది. ఈ షోరూం ని హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రారంభించారు. దీని మీద పవన్ ఫ్యాన్స్ అయితే గుర్రుగా ఉన్నారు. తమ నాయకుడి మీద విమర్శలు చేసిన వారి షో రూం ప్రారంభానికి ఎలా వెళ్తారు అని వారు గరం గరం అవుతున్నారు. ఈ నేపథ్యం ఇలా ఉంటే దువ్వాడ మాధురి కలసి మరిన్ని షో రూములను తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించాలని చూస్తున్నారని అంటున్నారు. ఆ విధంగా వస్త్ర వ్యాపర రంగంలోకి దువ్వాడ సీరియస్ గానే అడుగుపెడుతున్నారని అంటున్నారు. ఆయన అంతకు ముందు కాంట్రాక్టులు చేసేవారు అని చెబుతారు. ఇక ఆయనకు వేరే ఏ బిజినెస్ లు ఉన్నాయో ఏమో తెలియదు కానీ ఇపుడు మాత్రం ఆయన వస్త్ర వ్యాపార రంగంలోకి పెద్ద ఎత్తున దిగబోతున్నారు.

రానున్న రోజులలో ఈ రంగంలోనే తన జీవితాన్ని కొనసాగించాలని చూస్తున్నారని అంటున్నారు. రాజకీయాలకు ఆయన పూర్తిగా విరామం ఇస్తారని అంటున్నారు. మరో రెండేళ్లలో ఆయన ఎమ్మెల్సీ పదవీకాలం ముగుస్తుంది అని అంటున్నారు. దాంతో పొలిటికల్ ఫీల్డ్ కి ఆ ఫీల్డింగ్ కి ఆ ఫీలింగ్స్ కి కూడా గుడ్ బై చెప్పేసి ఇక బిజినెస్ ఫీల్డ్ నే ఎంచుకోవాలని కొత్త జీవితాన్ని ఆ విధంగా మొదలెట్టాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇది ఎంతవరకూ నిజమో తెలియదు కానీ ఆయన అయితే ఎక్కువ సమయం బిజినెస్ వ్యవహారాల్లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన కనుక తప్పుకుంటే వైసీపీకి ఈ జిల్లాలో మరో కీలక నేత దూరం అయినట్లే అని అంటున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారైనా కప్పుకొడుతుందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. వీరేందర్ సెహ్వాగ్ మొదలు రిషబ్ పంత్ వరకు ఇండియా మేటి ఆటగాళ్లు, జయవర్దనే, కెవిన్ పీటర్సన్ వంటి ఫారిన్ స్టార్లు ఎంత ప్రయత్నించినా జట్టుకు టైటిల్ అందించలేకపోయారు. 2020లో ఫైనల్ వరకూ వచ్చినా గమ్యాన్ని ముద్దాడలేకపోయింది. గత రెండు సీజన్లలో 9, 6వ స్థానాలతో తీవ్రంగా నిరాశపరిచింది. ఇక లాభం లేదని 18వ సీజన్‌లో డీసీ ఫ్రాంచైజీ తమ జట్టును పూర్తిగా మార్చేసింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్‌ను మాత్రమే రిటైన్ చేసి వేలంలో కొత్తగా 19 మంది ఆటగాళ్లను తీసుకుంది.

రిషబ్ పంత్‌ను వదులుకున్న డీసీ ఫ్రాంచైజీ కేకేఆర్‌కు ట్రోఫీ అందించిన తమ మాజీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కోసం ప్రయత్నించి విఫలమైంది. లక్నో, ఆర్సీబీ మాజీ కెప్టెన్లు కేఎల్ రాహుల్, డుప్లెసిస్, మిచెల్ స్టార్క్, నటరాజన్ తదితర టాప్ ప్లేయర్లను తీసుకొని జట్టును బలోపేతం చేసుకుంది. రాహుల్, డుప్లెసిస్ ఇద్దరికీ కెప్టెన్సీలో చాలా అనుభవం ఉన్నా.. తమ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు పగ్గాలు అప్పగించింది. అంతకుముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను కూడా మార్చేసింది. మరి, పూర్తిగా కొత్త రూపంతో బరిలోకి దిగుతున్న డీసీ ఈసారైనా కప్పు కొడుతుందేమో చూడాలి.

**పవర్ ఫుల్ బౌలింగ్**

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈసారి అత్యంత శక్తివంతమైన బౌలింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంది. మిచెల్ స్టార్క్, నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్ వంటి బౌలర్లు ఉండటం జట్టుకు గొప్ప బలం. స్టార్క్ గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ కు టైటిల్ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. టీమిండియా సీనియర్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేయగలరు. డుప్లెసిస్, ఫ్రేజర్-మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్ రూపంలో టాపార్డర్‌లో నాణ్యమైన బ్యాటర్లు అందుబాటులో ఉన్నారు. ఫ్రేజర్- గత సీజన్‌లో 234 స్ట్రైక్ రేట్‌తో చెలరేగగా, డుప్లెసిస్ కూడా 161 స్ట్రైక్ రేట్‌తో రాణించాడు. ఈ మధ్య టీమిండియా తరఫున హిట్ కొట్టిన కేఎల్ రాహుల్ టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌లోనూ ఆడగలడు. మిడిలార్డర్ బాధ్యతలు చేపట్టేందుకు స్టబ్స్, కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉండటం ప్లస్ పాయింట్. అక్షర్ పటేల్ స్పిన్నర్‌గానే కాకుండా ఫినిషర్‌గానూ తన మార్కు చూపెట్టగలడు. టీమిండియాలోనూ కీలక ఆటగాడిగా ఎదిగిన అక్షర్‌కు ఐపీఎల్ కెప్టెన్సీ కొత్తే అయినా.. డొమెస్టిక్ క్రికెట్‌లో గుజరాత్ జట్టును నడిపించిన అనుభవం అతనికి ఉంది. గతంలో లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ అతనికి
అవసరమైన సపోర్ట్ అందించనున్నాడు.

**ఎంతదూరం**

ఢిల్లీ క్యాపిటల్స్ సమతూకమైన జట్టును రూపొందించుకుందని స్పష్టంగా కనిపిస్తోంది. పేస్ బౌలింగ్ అత్యంత శక్తివంతంగా మారింది. ఇది ప్రత్యర్థి జట్లకు ప్రధాన సవాల్ కానుంది. అలాగే, టాపార్డర్ కూడా బలంగా ఉండటం మరో అద్భుతమైన అవకాశం. కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ గ్రౌండ్‌లో ఎంత చురుకైన నిర్ణయాలు తీసుకుంటాడు? ఆటగాళ్లను ఏ విధంగా నడిపిస్తాడనేది డీసీ విజయావకాశాలను నిర్ణయిస్తుంది. స్టార్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ అనుభవం జట్టుకు అదనపు ప్రయోజనం కానుంది. దాంతో తొలి ఐపీఎల్ ట్రోఫీ అక్షర్ సేనను ఊరిస్తోంది.

**ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు**

**బ్యాటర్లు:** డుప్లెసిస్, ఫ్రేజర్ -మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మబీ కీపర్లు: అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, డొనోవన్ ఫెరైరాబీ ఆల్‌రౌండర్లు: అక్షర్ పటేల్ (కెప్టెన్), అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారి, మన్వంత్ కుమార్‌బీ స్పిన్నర్లు: కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్‌బీ ఫాస్ట్ బౌలర్లు: మిచెల్ స్టార్క్, టి. నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్, దర్శన్ నల్కండే.

# కుల్‌దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్.. నా రీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** కుల్‌దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుండుకు సంతోషంగా ఉన్నానని టీమ్‌ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్‌ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్‌దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. 'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్‌దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు.ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్‌దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

# మరికొన్ని రోజుల్లో ఐపీఎల్.. భారీ రికార్డుకు ఒక్క సెంచరీ దూరంలో కోహ్లి



**హైదరాబాద్ పెన్ పవర్:** అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్-2025 సీజన్ మరో 6 రోజుల్లో ప్రారంభంకానుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ) కూడా ఆర్సీబీ క్యాంప్‌లో చేరాడు. ఈ సీజన్‌లో కోహ్లి ఓ భారీ రికార్డును అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో ఒక్క సెంచరీ చేస్తే టీ20 క్రికెట్‌లో 10 శతకాలు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో ఇన్ని సెంచరీలు చేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఈ జాబితాలో కోహ్లి అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ (8) రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లి ఇప్పటి వరకు 399 మ్యాచ్‌లు ఆడి 9 సెంచరీలు బాదాడు. ఇందులో ఎనిమిది ఐపీఎల్‌లో కాగా.. ఒకటి అంతర్జాతీయ క్రికెట్‌లో. ఐపీఎల్‌లో అధిక శతకాలు చేసింది కోహ్లినే. 2016 ఐపీఎల్‌లో విరాట్ ఏకంగా నాలుగు సెంచరీలు బాదేశాడు.

**టీ20ల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఆటగాళ్లు**

క్రిస్ గేల్ (వెస్టిండీస్, 463 మ్యాచ్‌లు)-22
బాబర్ అజామ్ (పాకిస్థాన్, 309 మ్యాచ్‌లు)-11
విరాట్ కోహ్లి (భారత్, 399 మ్యాచ్‌లు)-9
మైకేల్ క్లింగర్ (ఆస్ట్రేలియా, 206 మ్యాచ్‌లు )-9
రిలీ రోసోవ్ (సౌతాఫ్రికా, 367 మ్యాచ్‌లు)-8
ఆరోన్ ఫించ్ (ఆస్ట్రేలియా, 387 మ్యాచ్‌లు )-8
డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా, 399 మ్యాచ్‌లు)-8
జోస్ బట్లర్ (ఇంగ్లాండ్, 434 మ్యాచ్‌లు)-8
రోహిత్ శర్మ (భారత్, 448 మ్యాచ్‌లు)-8



ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది

# బేబమ్మపై బుచ్చిబాబు ప్రేమ చూపిస్తాడా..?



ఉప్పెన సినిమాతో ఒకేసారి దర్శకుడు, హీరో, హీరోయిన్ ముగ్గురు కొత్త వాళ్లు పరిశ్రమకు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టిన డైరెక్టర్ గా బుచ్చి బాబు సెన్సేషనల్ రికార్డ్ అందుకోగా మెగా మేనల్లుడిగా వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అదే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి కూడా అదరగొట్టేసింది. ఐతే ఉప్పెన తర్వాత హీరో, హీరోయిన్ వరుస సినిమాలు చేసి ఫెయిల్యూర్స్ చవిచూశారు.ఉప్పెన తర్వాత బుచ్చి బాబు మాత్రం తన రెండో సినిమా ఈమధ్యనే సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. బుచ్చి బాబు డైరెక్షన్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఆ సినిమా షూటింగ్ నుంచి వస్తున్న అప్డేట్స్ తోనే మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో ఆల్రెడీ హీరోయిన్ గా జాన్వి కపూర్ లాక్ అయ్యింది. బుచ్చి బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ కూడా రాసుకున్నాడని టాక్.ఆ ఛాన్స్ కోసం చాలామంది హీరోయిన్స్ క్యూలో ఉన్నారు. ఐతే ఉప్పెనతో తనకు తొలి హిట్ ఇచ్చిన కృతి శెట్టినే ఆ అవకాశాన్ని వాడుకోవాలని చూస్తుంది. ఉప్పెన తర్వాత కృతి శెట్టి అరడజను పైగా సినిమాలు చేసింది. వాటిలో ఏ ఒక్కటి అమ్మడికి క్రేజ్ తీసుకు రాలేదు. ఐతే మళ్లీ బుచ్చి బాబు ద్వారానే అమ్మడు బ్యాక్ టు ఫాం అవ్వాలని చూస్తుంది. ఐతే ఉప్పెన బేబమ్మ మీద బుచ్చి బాబు ప్రేమ చూపిస్తాడా లేదా అన్నది డౌట్ గా ఉంది.బుచ్చి బాబు మాత్రం తను రాసుకున్న పాత్రకు ఎవరు బెస్ట్ అనిపిస్తారో వాళ్లనే తీసుకోవాలని చూస్తున్నాడు. %=జ% 16 సినిమా విషయంలో డైరెక్టర్ అసలు ఏమాత్రం కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. మరి ఉప్పెన హీరోయిన్ కూడా బుచ్చి బాబు సెకండ్ సినిమాలో రిపీట్ అవుతుందా లేదా అన్నది మరికొద్దిరోజుల్లో తెలుస్తుంది. ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్ అంచనాలు మాత్రం తారాస్థాయిలో ఉన్నాయి. ఐతే కెరీర్ అటు ఇటుగా ఉన్న ఈ టైం లో చరణ్ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం కృతి శెట్టి ఫేట్ మారినట్టే లెక్క. ముఖ్యంగా అమ్మడికి ఈ ఛాన్స్ కచ్చితంగా తనని తాను ప్రూవ్ చేసుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. ఎలాగు ఉప్పెన సెంటిమెంట్ కూడా ఉంది కాబట్టి %=జ% 16లో కృతి ఉన్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.



తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com